ANDHRA JYOTI VIJAYAWADA Regd No. H 543

ఉదయం

Telephone : 4343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
★
పేజీలు : 64 * వెల : 40 పైసలు

సంపుటి 10 :: సంచిక 232 | విజయవాడ, ఫిబ్రవరి 25, 1970 బుధవారం | 6 పేజీలు :: 12 పైసలు

ప్రజాసమితి పిలుపు మేరకు జంటనగరాలలో పూర్తిగా బంద్

ప్రదర్శకులు రాళ్లు విసిరిన సంఘటనలలో ఆర్. టి. సి. బస్సులకు విశేషంగా నష్టం

మృతులైన తెలంగాణా ఆందోళనకారుల స్మారక చిహ్నానికి హైదరాబాదు గన్ పార్కులో మేయర్ శంకుస్థాపన చేసినప్పటి చిత్రం (మరొక ఫొటో 3 వ పేజీలో)

సిద్దియంబర్ బజార్‌లో బాష్పవాయువు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 24—

తెలంగాణా ప్రజాసమితి పిలుపు ననుసరించి నేడు జంటనగరాలలో సంపూర్ణ బంద్ నిర్వహించారు. ప్రదర్శకులు రాళ్లు విసరినఫలితంగా పెక్కు ఆర్.టి.సి. బస్సులకు తీవ్రనష్టం కలిగింది. సిద్దియంబర్ బజారులో పోలీసులు ప్రదర్శకులను చెదరగొట్టడానికి బాష్పవాయు ప్రయోగం చేశారు.

ప్రదర్శకులు పలుచోట్ల రోడ్లపై రాకపోకలకు అవరోధాలు కల్పించారు.

నగరంలోని దుకాణాలన్నిటిని పూర్తిగా మూనివేశారు.

నిన్న మృత వీరుల స్మృతి చిహ్నానికి శంకుస్థాపన సందర్భంగా నగర మేయర్ శ్రీ ఎన్. లక్ష్మీనారాయణను అరెస్టు చేసినందుకు నిరసన సూచకంగా సంపూర్ణ హర్తాళ్ జరపాలని ప్రజాసమితి చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని నేడు బంద్ కార్యక్రమం నిర్వహింపబడింది.

నేటి ఉదయం అన్ని రోడ్లమీద అవాంతరాలు కల్పించడంలో ప్రదర్శకుల చర్యలు ప్రాముఖ్యమైనాయి. ప్రయాణీకులు ముందు ఆర్. టి. సి. బస్సులపై దాడి మొదలు పెట్టారు.

లొమ్మిది గంటలకు బస్సుల రాకపోకలను నిలిపి వేశారు. గంటన్నర తరువాత కొద్దిబస్సులు మాత్రమే ప్రధాన మార్గాలలో తిరుగుతున్నాయి.

రోడ్డుమీద అటంకాలు కల్పించి వెడుతున్న బాలురను చెదరగొట్టడం పోలీసులకు ఎడతెగని పని అయిపోయింది. పోలీసులు తరుమగానే పారిపోవడం, తిరిగి వచ్చి రోడ్డు మీద ఏదో ఒకటి అడ్డంగా పెట్టడం, పోలీసులు తరిమితే పారిపోవడం, ఈ విధంగా ప్రదర్శకులు పోలీసులకు ఎడతెగని ఎని పెట్టారు.

ప్రదర్శకుల చర్యలకు దాగా గురిఅయిన ప్రాంతాలు సిద్దియంబర్ బజార్, గౌలిగుడా బేగంబజార్.

బంద్ సికింద్రాబాద్‌లో మాత్రమే ప్రశాంతంగా జరిగింది. దుకాణాలు, భోజన, ఫలహార శాలలను మూనివేశారు.

నిన్న మృతవీరుల స్మృతి చిహ్నం శంకుస్థాపన సందర్భంగా అరెస్టు చేసిన మేయర్ (శ్రీ లక్ష్మీనారాయణ ప్రభృతులను నేడు కోర్టులో హాజరుపరచారు.

ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు గత రాత్రి పెక్కుమంది అనుమానితులను అరెస్టు చేశారు.

జంటనగరాలలోని ప్రవాస వీధులలోను, కేంద్రాలలోను సాయుధ పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

నేటి సంఘటనలలో మొత్తం అయిదుగురు ఆర్. టి సి. డ్రైవర్లు గాయపడినట్టు తెలుస్తున్నది.

బెయిలుపై విడుదలకు మేయర్ ప్రభృతుల నిరాకరణ

హైదరాబాద్ మేయర్ శ్రీ లక్ష్మీ నారాయణ, శాసనసభ్యుడు శ్రీ మాణిక్ రావుతో పాటు మరి పన్నెండు మందిని నేడు ఉదయం నగర కోర్టులో హాజరు పరచారు.

తెలంగాణా నాయకులను మార్చి 4 వ తేదీ వరకు జుడిషియల్ కస్టడీలో వుంచాలని కోర్టు ఆదేశించింది.

బెయిలుపై వదలాలికి శ్రీ లక్ష్మీనారాయణ, శ్రీ మాణిక్‌రావు నడుగుట కొచ్చిలట్లు, డాక్టర్ బి కె. నాయక్ ప్రభృతులు నిరాకరించగా వారు చంచల్‌గూడా జైలులో వంపబడ్డారు.

తెలంగాణా ఎన్. జి. ఓల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. అమోస్, మరి కొందరు వ్యక్తిగత బాండ్లపై విడుదల చేయబడ్డారు.

కోర్టులో విచారణ జరుగుతుండగా అరెస్టు అయినవారు "జై తెలంగాణా" నినాదాలు చేశారు.

ఇస్లామియాబజార్‌లో గస్తీ తిరుగుతున్న పోలీస్ మైక్ వ్యాన్‌పై ఉదయం 10 గంటలకు రాళ్ళు రువ్వారు.

నారాయణగూడా వై. యం. సి. ఎ. వద్ద టెలిఫోన్ స్తంభాన్ని రోడ్డుకు అడ్డంగా వుంచగా, పోలీసులు వెంటనే వచ్చి తీసివేశారు.

పాతబస్తీలోని ఫీల్‌ఖానా, దుద్దిబజార్, ఆరోక్‌బజార్ అక్బర్జాఖ్ జార్‌లలో రోడ్డుకు అడ్డంగా పెద్ద పెద్ద రాళ్ళను అమర్చారు.

ధాన్యపు బోరు వర్తక దుకాణాదారులు

(మిగతా 4 వ పేజీలో)

"విశాల భవనాలపై మోజు తగదు"

చిన్న వాటాలలో నివసించే మనస్తత్వం పెంపొందాలని ప్రధాని ఇందిర హితవు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—

సువిశాలమైన భవనాలలో నివసించే అలవాటును మార్చుకొని చిన్నచిన్న వాటాలలోనుండే మనస్తత్వాన్ని మంత్రులేకాక ఇతరులు కూడా పెంపొందించుకోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు రాజ్యసభలో అన్నారు.

మంత్రులు విశాల భవనాలలో నివసించడంవల్ల వారి సౌకర్యాలకు విపరీతంగా ఖర్చు అవుతున్నదన్న సభ్యుల విమర్శలకు ఆమె సమాధానమిస్తూ పై విధంగాఅన్నారు.

మంత్రులు చిన్న గృహాలలో నివసించాలనీ, ఖర్చులకు కింద, ఇతర సౌకర్యాల కింద అవుతున్న 38 వేల రూపాయల ఖర్చును తగ్గించాలని సభ్యులు సూచించారు.

చిన్న గృహాలలో నివసించడం ద్వారా ప్రధాని, ఇతర మంత్రులు ఇతరులకు మార్గదర్శకులు కావాలని శ్రీ జి. రామచంద్రన్ చేసిన సూచనకు ఆమె సమాధానమిస్తూ "సభ్యుడు నా గృహాన్ని చూచారు. డిప్యూటీ మంత్రి ఇంటికంటెనా ఇల్లు చాలాచిన్నదని అన్నారు.

చిన్నకార్ల పథకంపై త్వరలోనే కేంద్ర మంత్రివర్గం నిర్ణయం

లోకసభలో ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 — చిన్నకార్ల పథకంపై కేంద్ర మంత్రివర్గం త్వరలోనే తన నిర్ణయాన్ని ప్రకటిస్తుంది.

ఈ విషయాన్ని వాణిజ్యమరియు పరిశ్రమల శాఖ ఉపమంత్రి శ్రీ ధానూభాయ్ పటేల్ నేడు లోకసభలో ప్రకటించారు.

చతుర్థ ప్రణాళికలో ఈ పథకాన్ని అమలు జరపడానికి తగిన వనరులు లేవని ప్లానింగ్ కమిషన్ భావిస్తున్నది. అయితే, ఈ పథకం విషయంపై వాణిజ్యమరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ పట్టుదలగా వున్నారు.

ఈ విషయంలో ప్లానింగ్ కమిషన్ పై అది దురదృష్టకరమని శ్రీ ధానూభాయ్ పటేల్ అన్నారు.

అయితే పరిశ్రమల అభివృద్ధి దృష్ట్యాను, ఉపాధి కల్పన దృష్ట్యాను ఈ పథకం ముఖ్యమైనదని కూడా మంత్రి అన్నారు. అందువల్లనే తమ మంత్రిత్వశాఖ ఈ విషయాన్ని కేంద్ర మంత్రివర్గానికి నివేదించిందని ఆయన అన్నారు.

ఒంగోలు జిల్లా ఏర్పాటు

గవర్నర్ ఆర్డినెన్సును బలపరుస్తూ హైకోర్టు తీర్పు

హైదరాబాద్, ఫిబ్రవరి 24— ఒంగోలు జిల్లాను ఏర్పాటుచేస్తూ గవర్నర్ విడుదల చేసినఆర్డినెన్స్‌పట్టుగం రాజ్యాంగపు పిలుపును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు భాయపరచింది.

న్యాయమూర్తులు శ్రీ గోపాలరావు ఎక్బోటే శ్రీ వెంకటేశ్వరరావులు, రిట్ పిటిషన్లను కొట్టివేస్తూ, ముఖ్యమంత్రి పిల్లపిటీషనర్లు చేసిన ఆరోపణలు ఋజువు కావడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొన్నారు.

ప్రణాళిక విస్తృతికి వనరుల సమీకరణ

ప్రాధాన్యతను గురించి పార్లమెంటుకు సమర్పించిన ఆర్థిక సమీక్షలో వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—

తగినంతగా వనరులు సమీకరించడం ద్వారా, నాల్గవ ప్రణాళిక రెండవ సంవత్సరమైన 1970-71 లో ప్రణాళిక మొత్తాన్ని చెప్పుకోదగినంతగా పెంచాలని అధికార ఆర్థిక సమీక్షలో తెలియచేయబడింది.

ఆ సమీక్షను నేడు పార్లమెంటుకు ప్రధాని శ్రీమతి గాంధి సమర్పించారు. 1969-70 సంవత్సరంలో మొత్తం ఆర్థిక ఎరిస్థితి సంతృప్తికరంగా వుందని, ఈ సంవత్సరంలో సాధించిన తలపెట్టిన 5 నుంచి 5.5 శాతం అభివృద్ధి రేటు సాధించవచ్చునని ఆ సమీక్షలో తెలియజేశారు.

ప్రభుత్వరంగంలో పెట్టుబడులు పెంచవలసిన అవసరం గురించి తెలియజేస్తూ, పన్నులవిధానాన్ని పూర్తిగా ఉపయోగించడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినంతగా వనరులను పెంచుకోవాలని ఆ సమీక్షలో తెలియజేశారు.

అదే సమయంలో ప్రయివేట్ రంగంలో పెట్టుబడి ఎక్కువగా పెట్టడానికి ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని కల్పించాలని కూడా కోరారు.

ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో దుబారా ఖర్చులు పూర్తిగా తగ్గించాలని, ఆదాయంలోను, సంపదలోను వున్న అసమానతలు తగ్గించడానికి, సాంఘిక, ఆర్థికాభివృద్ధి స్థాయిలలో ఉన్న అసమానతలను తొలగించడానికి ఎన్నెన్ని విధానాన్ని రూపొందించాలని ఆ సమీక్షలో తెలియజేశారు.

1969-70 సంవత్సరంలో పెరుగుదల రేటు 5 శాతంకు పైగా వుండాలని భావించడానికి ఆహార ఉత్పత్తిలో చెప్పుకోదగిన పెరుగుదల, వాణిజ్య ఎంటల ఉత్పత్తిలో పెరుగుదల, పారిశ్రామిక ఉత్పత్తిలో 7.5 శాతం పెరుగుదల ప్రాతిపదికగా చేసుకోవడం జరిగిందని ఆ సమీక్షలో వివరించారు.

ద్రవ్య, ఋణ విధానాల విషయం ప్రస్తావించి, ధరల పెరుగుదల విషయంలో జాగ్రత్తగా వుండాలని హెచ్చరించారు

56 పేజీలు గల ఆ సమీక్షలో వ్యవసాయ ఉత్పత్తి పారిశ్రామిక రంగం, ధరల పరిస్థితి, ఆర్థిక ఎకౌంటులు 1969-70 సంవత్సరపు విదేశీ సహాయం-చెల్లింపులకు సంబంధించి వివరాలు తెలియచేశారు.

బ్యాంకుల జాతీయకరణ విషయం ప్రత్యేకంగా ప్రస్తావించి, ఇందువల్ల ప్రధాన ఆర్థిక సంస్థలపై ప్రభుత్వ రంగానికి పూర్తి కంట్రోలు లభించిందని ఆ దిశగా సమీకరించి ఉత్పత్తి పెంపుదలను మళ్ళించడానికి వీలుకలిగిందని ఆ సమీక్షలో పేర్కొన్నారు.

భారత సహాయ సంస్థ ద్వారా 1969-70 సంవత్సరంలో (1970 జనవరి నెలాఖరు వరకు) విదేశీ సహాయం మొత్తం 337 కోట్ల రూపాయలు వరకూ ఉందని ప్రధాని శ్రీమతి గాంధి నేడు పార్లమెంటుకు సమర్పించిన ఆర్థిక సమీక్షలో తెలియజేశారు.

ఇందులో ప్రాజెక్టేతర సహాయం క్రింద 157 కోట్ల రూపాయలు, ప్రాజెక్టు సహాయ నిధి 180 కోట్ల రూపాయలువుంది.

1970 జనవరిలో దిగుమతులు తగ్గడంవల్ల విదేశీ మారకద్రవ్యం నిల్వలలో మరింత పెరుగుదల కన్పించిందని, అంతర్జాతీయ ద్రవ్యనిధికి 119.6 కోట్ల రూపాయలు తిరిగి చెల్లించినప్పటికీ, ఈ ఆర్థిక సంవత్సర మొదటి పది నెలలలోను 94 కోట్ల రూపాయల పెరుగుదల ఉందని ఆ సమీక్షలో తెలియజేశారు.

అయితే, అంతర్జాతీయ ద్రవ్య నిధికి తిరిగి చెల్లించవలసిన పెద్ద మొత్తాల దృష్ట్యా వచ్చే సంవత్సరం దిగుమతులు పెరుగుతాయని భావించడం దృష్ట్యా, ప్రస్తుత నిల్వల స్థాయి సరిపోదని ఆ సమీక్షలో హెచ్చరించారు. అందువల్ల, 1970-71లో నిల్వలు పెంచుకోవలసి ఉందని తెలియజేశారు.

పబ్లిక్ రంగంలో కాగితం పరిశ్రమ

నెలకొల్పుతామని శ్రీ ఫక్రుద్దీన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24— కాగితం వుత్పత్తికోసం పబ్లిక్ రంగంలో ఒక కార్పొరేషన్ స్థాపించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు నేడు లోకసభలో శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రకటించారు

తెలంగాణా అభివృద్ధికి మిగులు నిధులు చాలునా?

భార్గవా కమిటీ వెల్లడించిన సందేహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—

తెలంగాణా ప్రాంతంలోని మిగులు నిధులను ఆ ప్రాంతాభివృద్ధికే కేటాయించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని మిగిలిన ప్రాంతాలతో సమానంగా తెలంగాణా ఎంతవరకు అభివృద్ధి చెందగలదన్న విషయంలో భార్గవా కమిటీ తన అనుమానాలను వెలిబుచ్చింది.

తెలంగాణా, ఆంధ్రప్రాంత నాయకుల మధ్య 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడకపూర్వం ఒక "పెద్ద మనుష్యుల ఒప్పందం" జరిగింది. రాష్ట్రపు మొత్తం అభివృద్ధి వ్యయంలో ఆ ప్రాంతానికి న్యాయంగా వచ్చే వాటాగాక, తెలంగాణా ప్రాంత అదనపు రెవెన్యూ నిధులను ఆ ప్రాంత అభివృద్ధికి కేటాయించాలని ఆ ఒప్పందంలో వీలు కల్పించారు.

అదనపు నిధులు 28.34 కోట్ల రూపాయలు ఉంటాయని కమిటీ అంచనా వేసింది.

తెలంగాణా ప్రాంతంలో అభివృద్ధికి, గత పన్నెండు సంవత్సరాలలోను లేదా రెండు సంవత్సరాలలో, ఆ ప్రాంతానికి రావలసిన వాటాకంటే ఎక్కువ ఖర్చు పెట్టారు.

ఆ విధంగా ఖర్చు పెట్టినప్పటికీ, ఆంధ్రప్రాంతంలో సమానంగా తెలంగాణా అభివృద్ధి చేయాలన్న లక్ష్యం నెరవేరలేదని, ఖర్చుకాని అదనపు నిధులను ప్రత్యేకించడంవల్ల భవిష్యత్తులో కూడా ఆ లక్ష్యం నెరవేరదని కమిటీ తెలియజేసింది.

అందువల్ల, దీన్ని దృష్టిలో పెట్టుకొని, తెలంగాణా ప్రాంత అభివృద్ధిని త్వరితం చేయడానికి తగిననిధులను కేటాయించడానికి ప్రభుత్వం భవిష్యత్తులో తగిన చర్యలు తీసుకుంటుందని కమిటీ అశించింది.

ఖర్చు చేయని అదనపు నిధుల మొత్తం విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణా ప్రాంతీయ కమిటీకి మధ్య వివాదం వచ్చినందున కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం ఈ కమిటీని నియమించింది

భార్గవ కమిటీ అంచనాలను, సిఫారసులను కేంద్ర మంత్రి వర్గం యింతకుముందే ఆమోదించింది. నాల్గవ ప్రణాళికా కాలంలో ఆ ప్రాంతం అభివృద్ధికి 45 కోట్ల రూపాయల వరకు ఋణ సహాయం చేస్తానని కూడా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

లోకసభ అధ్యక్షుల బృందం జాబితా

స్పీకర్ శ్రీ ధిల్లాన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 — లోకసభఅధ్యక్షుల కొత్తపేర్లను స్పీకరు శ్రీ ధిల్లాన్ నేడు ప్రకటించారు.

వీరిలో శ్రీయుతులు ఎ. కె. వాసుదేవన్ నాయర్, ప్రకాశ్‌వీర్ శాస్త్రి, కె. ఎస్. తివారి శ్రీమతి సుశీలా రోహటక్, శ్రీ శ్రీచంద్ గోయెల్ వున్నారు.

పాత కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 24 — పాత కాంగ్రెసు ప్రదేశ్ కార్యవర్గం, ప్రత్యేక ఆహ్వానితుల సమావేశం మార్చి ఒకటవ తేదీన బషీర్‌బాగ్‌లోని దాని కార్యాలయంలో జరుగుతుంది. ఈ సమావేశం రెండవ తేదీన కూడా కొనసాగవచ్చు.

క్రూరంగా ప్రాథమిక హక్కుల అణచివేత

స్మృతిచిహ్నం శంకుస్థాపనలో జరిగిన ఘటనలపై ప్రతిపక్ష నాయకుని విమర్శ

మేయర్ అరెస్టుపై వాయిదా తీర్మానానికి అసెంబ్లీలో అనుమతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 24—

తెలంగాణా మృతవీరుల స్మృతి చిహ్నానికి శంకుస్థాపన సందర్భంగా నిన్న నగరంలో జరిగిన మేయర్ అరెస్టు, తదితర సంఘటనలపై రిపబ్లికన్ పార్టి సభ్యురాలు శ్రీమతి ఈశ్వరీ బాయి ప్రతిపాదించిన వాయిదా తీర్మానానికి, నాల్గురోజుల విరామం తర్వాత నేటి సాయంత్రం జరిగిన అసెంబ్లీ సమావేశంలో అనుమతి నిచ్చారు.

ఈ తీర్మానాన్ని నేటిరాత్రి ఏడు, లొమ్మిది గంటల మధ్య చర్చిస్తారు

ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన తక్షణమే ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నిన్నటి సంఘటనలను ప్రస్తావిస్తూ, పోలీసుల దురుసుతనాన్ని, పోలీసు

(మిగతా 4 వ పేజీలో)



1970 ఫిబ్రవరి 25 బుధవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర మాఘ బ॥ చవితి
భరణి: రా॥ 8-39 చిత్త: పూర్తి
వర్జ్యం: పు॥ 2-08 నుంచి 3-50 వరకు

* * *

1970 ఫిబ్రవరి 26 గురువారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర మాఘ బ॥ పంచమి
పంచమి: రా॥ 9-13 చిత్త: ఉ ॥ 7-06
వర్జ్యం: పు॥ 1-55 నుంచి 3-37 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

రైల్వే బడ్జెట్

ఒకవంక తాము సోషలిజం సాధనకు కృషి చేస్తున్నట్టు శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వం చెప్పకుంటూనే వున్నది. మరొక వంక రైల్వేమంత్రి శ్రీ నందా సోషలిస్టు భావాలను ఏమాత్రం ప్రతిబింబించని రైల్వే బడ్జెట్‌ను ప్రతిపాదించారు.

అన్ని తరగతుల రైల్వే ఛార్జీలను పెంచడానికి శ్రీ నందా నిశ్చయించారు. దానితోపాటు సరకుల రవాణా రేట్లను కూడా పెంచాలని ప్రతిపాదించారు. రైల్వే ఛార్జీలను పెంచడం వల్ల అదనంగా 11 కోట్ల 25 లక్షల రూపాయల ఆదాయం రైల్వే శాఖకు లభిస్తుంది. రవాణా రేట్లను పెంచడంవల్ల 25 కోట్ల 50 లక్షల రూపాయల ఆదాయం అదనంగా లభిస్తుంది. ఇతర విధాల ఆదాయపు పెరుగుదలతో పాటు మొత్తం 39 కోట్ల రూపాయల మేరకు అదనపు భారాన్ని దేశంపై మోపడానికి శ్రీ నందా తన కొత్త బడ్జెట్‌లో ప్రతిపాదించారు.

ఆయన సూచించిన ఆదాయ, వ్యయ పట్టిక ప్రకారం 1970-71 సంవత్సరానికి మామూలుగా అయితే, 16 కోట్ల 62 లక్షల లోటు వచ్చి వుండేది. కాని, ఛార్జీలను, రేట్లను పెంచడంవల్ల ఆ లోటు భర్తీ కావడమేకాక, 22 కోట్ల 38 లక్షల మేరకు మిగులు తేలుతున్నది.

నాలుగేళ్ళుగా రైల్వేశాఖ లోటు బడ్జెట్లను ప్రతిపాదిస్తున్నది. అందుచేత తాను మంత్రి కాగానే, మిగులు బడ్జెట్‌ను ప్రతిపాదించామనే ఘనతకోసం శ్రీ నందా రైల్వే ఛార్జీలు మొదలైన వాటిని పెంచారా?

ఈ విధంగా పెంచకపోతే, రైల్వేల అభివృద్ధి కార్యక్రమం కుంటుపడుతుందని, స్తబ్ధత ప్రవహిస్తుందని శ్రీ నందా తమ బడ్జెట్ ప్రతిపాదనలను సమర్థించుకున్నారు. లోటును భర్తీ చేయడానికి ఛార్జీలను, రేట్లను పెంచడం కొంతవరకు అవసరమే కావచ్చు. కాని, ఈ మేరకు పెంచడం అవసరమా?

పైగా, అన్ని తరగతుల ప్రయాణీకుల పైన శ్రీ నందా అదనపు భారం మోపుతున్నారు. పై తరగతుల ప్రయాణీకుల ఛార్జీలను పెంచడం తప్పనిసరే కావచ్చు. కాని, మూడవ తరగతి ప్రయాణీకుల ఛార్జీలను కూడా ఆయన పెంచుతున్నారు. మూడవ తరగతి ప్రయాణీకులకు లభించే ఒకే ఒక సౌకర్యం స్లీపర్‌కోచ్ ఏర్పాట్లు. వాటి ఛార్జీలను ఆయన విపరీతంగా పెంచివేయడం ఆ తరగతి ప్రయాణీకులకు దుస్సహమే కాగలదు.

శ్రీ నందా ప్రతిపాదనలకు పార్లమెంటు ఆమోదం లభించే పక్షంలో ప్లాట్‌ఫారం టిక్కెట్ ఖరీదు ఇకపై 25 పైసలు అవుతుంది. బంధుమిత్రులకు స్టేషన్‌లో స్వాగతం చెప్పడం, వీడ్కోలు చెప్పడం ఇకపై ఒక "లగ్జరీ" కాదోతున్నది.

ఇక, సరకుల రవాణా రేట్లను కూడా ఎక్కువ చేయడానికి రైల్వే మంత్రి నిశ్చయించారు. ఈ విధంగా హెచ్చు రేట్లతో రవాణా చేయవలసివచ్చే వస్తువులలో ఆహార ధాన్యాలు, చక్కెర, కిరోసిన్, సిమెంట్, నూనెలు మొదలైన ముఖ్యమైన సరకు లున్నాయి. వీటి ధరలు తప్పక పెరిగిపోతాయి. శ్రీ నందా దేశంపై అదనపు భారాన్ని మోపుతున్నారని పైన పేర్కొన్నాము. దేశమంటే మట్టికాదు కనుక, మనుషులే కనుక, ఆ భారం చివరకు పడేది ప్రజలపైనే. సరకుల రవాణా రేట్ల పెరుగుదల మొత్తంపై అధిక ధరలకు, ద్రవ్యోల్బణానికి దారి తీయకతప్పదు. ఇందువల్ల హెచ్చుగా ఇబ్బందులకు లోనయ్యేది పేద ప్రజావర్గమే కాదా?

ఎప్పటికప్పుడు ఏదో పేరుపెట్టి రైల్వే ఛార్జీలను, రవాణా రేట్లను పెంచివేస్తున్నారు. అయితే, దానికి తగినట్టుగా రైల్వే సౌకర్యాలు పెరిగితే, ఈ అదనపు భారం అంతగా కనిపించదు. ప్రయాణీకులకు సంబంధించినంతవరకు రైళ్ళలో రద్దీ ఏమాత్రం తగ్గలేదు. ఇతర సౌకర్యాలైనా పెద్దగా పెరగలేదు. ఇప్పటికీ ఒకమాదిరి దూరాలకు రైళ్లను కంటె ఇతర ప్రయాణ సాధనాలు దొరికితే వాటినే వినియోగించుకొనాలన్న మనస్తత్వమే ప్రజలలో హెచ్చుగా వున్నది.

రైల్వేశాఖ నిర్వహణ వ్యయం పెరిగిన మాట నిజమే. సిబ్బందికే మూడింట రెండు వంతుల ధనం పోతున్నది. అయితే, వ్యయాన్ని తగ్గించడానికి, ముఖ్యంగా వృథా వ్యయాన్ని తగ్గించి పొదుపుచేయడానికి. రైల్వేల సామర్థ్యాన్ని పెంపొందించుకుని, రైల్వేల శక్తిని పూర్తిగా వినియోగంలోనికి తేవడానికి తీవ్ర కృషి జరుగుతున్న సూచన కానరావడం లేదు. అట్టి కృషి జరిగితే, ప్రజలపై ఇంతింత భారం మోపనవసరం లేకుండానే, ఆదాయాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు.

చతుర్థ ప్రణాళికలోని మిగిగిన మూడేళ్ళ కాలంలో ప్రయాణపు ఛార్జీలను, రవాణా రేట్లను మరొక 150 కోట్ల మేరకు పెంచడం అనివార్యం కాగలదని శ్రీ నందా ముందుగానే హెచ్చరిస్తున్నారు. అంటే ముప్ఫై ఎనిమిదుగ ముడేవున్న దన్నమాట.

మొదటనే పేర్కొన్నట్టు ఈ రైల్వే బడ్జెట్‌లో సోషలిస్టు ధోరణి ఏమీ కనబడడం లేదు. పేద తరగతులపై అది అదనపు భారాన్ని మోపుతున్నది. ఈ కారణంగా పార్లమెంటులోని పెక్కు పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో ఆశ్చర్యం లేదు. ఇప్పటివరకు శ్రీమతి గాంధి ప్రభుత్వాన్ని ఆదుకున్న కొన్ని ప్రతిపక్షాలు దీన్ని వ్యతిరేకిస్తున్నాయి. మార్క్సిస్టులు కొత్త బడ్జెట్‌కు వ్యతిరేకంగా వోటు చేయగలమని హెచ్చరించారు. రైట్ కమ్యూనిస్టులు, పి. ఎస్. పి. వారు కూడా తమ వ్యతిరేకతను వెల్లడించారు. శ్రీమతి గాంధి ప్రభుత్వం ఈ గండం నుంచి బయట పడుతుందా, బయట పడితే ఏ విధంగా బయటపడుతుందో చూడాలి. దీని తర్వాత మరొక గండం జనరల్ బడ్జెట్. అది ఏ విధంగా రూపొందనున్నదో కూడా వేచి చూడాలి.



"ఇందిరా ఎక్స్‌ప్రెస్"

రైల్వే బడ్జెట్‌ను మార్క్సిస్టు, రైట్ కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు మొదలైన పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి

"మహాజన్ కమిషన్‌నివేదిక తిరుగులేనట్టిది కాదు"

మైసూర్ ప్రతినిధులకు ప్రధాని చెప్పినట్టు రెవిన్యూమంత్రి శ్రీ కౌజాల్గి వెల్లడి

శ్రీమతి ఇందిరా గాంధి ప్రతిపాదనలను గురించి ప్రతిపక్ష నాయకులతో ముఖ్యమంత్రి చర్చలు

బెంగుళూరు, ఫిబ్రవరి 24—

మహారాష్ట్ర, మైసూరు సరిహద్దు వివాదంపై మహాజన్ కమిషన్ నివేదిక తిరుగులేనట్టి దేమీ కాదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మైసూరు ఎం. పి. ల ప్రతినిధివర్గానికి చెప్పినట్టు రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ హెచ్. వి. కౌజాల్గి నిన్న వెల్లడించారు.

ఢిల్లీనుంచి తిరిగివచ్చిన తదుపరి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, లోగడ ఎన్నో సందర్భాలలో ఇటువంటి కమిషన్ నిపాదనలను ప్రభుత్వం మార్చిన ఉదంతా లున్నాయని ప్రధాని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఇమామ్‌తో చెప్పినట్టు తనకు తెలిసిందని శ్రీ కౌజాల్గి పేర్కొన్నారు.

సరిహద్దు వివాదంపై కొత్త ప్రతిపాదనల పట్ల నిరసన తెలిపిన మైసూరు ఎమ్ పి.ల వద్ద ప్రధాని చేసిన వాగ్దానాలు ఇవేనని శ్రీ ఇమామ్ తనకు చెప్పినట్టు ఆయన వెల్లడించారు.

కొత్త ప్రతిపాదనల ప్రకారం బెల్గాం జిల్లాలోని మూడవవంతు 83 వేల జనాభాతో మహారాష్ట్రకు బదిలీచేస్తారని, మూడింట రెండువంతులు 1.5 లక్ష జనాభాతో మైసూరులోనే వుంచుతారని, హలియాల్ తాలూకాలోని 99 గ్రామాలు, బీదర్ తాలూకాలోని 108 గ్రామాలు, భాల్కీ తాలూకాలోని 14 గ్రామాలు మహారాష్ట్రకు కలుపుతారని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

తాను ఢిల్లీ వెళ్ళడంలేదని శ్రీ వీరేంద్రపాటిల్ వెల్లడి

ప్రధాని ప్రతిపాదనలు లిఖిత పూర్వకంగా తనకు అందేవరకు తాను ఢిల్లీ వెళ్ళడంలేదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ చెప్పారు. వాటికోసం తాను కాచుకొని వున్నానని, అయితే ఇంతవరకు అవి తనకు అందలేదని ఆయన చెప్పారు.

ప్రధాని ప్రతిపాదనల గురించి తెలియజేసే నిమిత్తం ప్రతిపక్ష నాయకులను కలుసుకున్న ముఖ్యమంత్రి, మహాజన్ కమిషన్ అవార్డు అమలు విషయంపై తాను చేస్తున్న అభ్యర్థనను ఒలవరచవలసిందిగా వారిని కోరారు.

ప్రధాని కొత్త ప్రతిపాదనల పట్ల ఆందోళన వ్యక్తపరుస్తూ ముఖ్యమంత్రికి అనంతశాయిగా టెలిగ్రాములు వస్తున్నాయి.

వచ్చే ఎన్నికల వరకు ఇందిర ప్రభుత్వం వుండకపోవచ్చు

శ్రీమతి సిన్హా అభిభాషణ

జైపూర్, ఫిబ్రవరి 24—పాతకాంగ్రెస్ నాయకులూ, పార్లమెంటు సభ్యులూ శ్రీమతి తారకేశ్వరి సిన్హా నిన్న ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాబోయే జనరల్ ఎన్నికలవరకు ఇందిరా గాంధీ ప్రభుత్వం వుంటుందనే విషయం అనుమానాస్పదమైందని అన్నారు.

ఆమె ప్రభుత్వం మైనారిటీ ప్రభుత్వమని, ఆ ప్రభుత్వానికి ప్రతిపక్ష పార్టీల మద్దతు వరతులతో కూడినదని ఆమె చెప్పారు.

శ్రీమతి గాంధి ప్రస్తుతం ఎన్నికలంటే యిష్టంగా లేరని, పరిస్థితులు అనుకూలంగా వున్నప్పుడే ఆమె ఎన్నికలకు సిద్ధపడతారని శ్రీమతి సిన్హా అన్నారు.

ప్రాథమిక హక్కుల విషయంలో రాజ్యాంగ చట్టానికి సవరణను ప్రతిపాదించే సమస్యపై ఆమె ఎన్నికలకు సిద్ధపడవచ్చునని శ్రీమతి సిన్హా అభిభాషించారు.

మధ్యంతర ఎన్నికల సమయంలో తమ పరిస్థితి మెరుగు కావచ్చునని ఆమె అన్నారు.

ఆస్తి హక్కు తొలగింపుకు పార్లమెంట్‌లో తీర్మానం

తాము ప్రవేశపెట్టగలమని శ్రీ గోపాలన్ వెల్లడి

బెంగుళూరు, ఫిబ్రవరి 24—

రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల నుంచి ఆస్తి హక్కును తొలగించే తీర్మానాన్ని ఇతర పార్టీల తోడ్పాటుతో తమపార్టీ పార్లమెంటులో తీసుకువస్తుందని లోకసభలోని మార్క్సిస్టు పక్ష సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడిక్కడ చెప్పారు.

దానితోపాటు ఆ కోర్కెపట్ల ప్రజాభిప్రాయాన్ని తమ పార్టీ సమీకరిస్తుందని కూడా ఆయన చెప్పారు. ఆయన ఇక్కడ ఎత్తికా విలేకరులతో మాట్లాడుతూ, ఆస్తి హక్కును తొలగించకపోతే, ఏ సంస్కరణను అమలుజరపడం సాధ్యం కానదని ఆయన చెప్పారు.

జాతీయం చేసిన బ్యాంకులకు నష్టపరిహారంగా 12 కోట్ల రూపాయలకు పైగా నగదురూపంలో చెల్లించడం బ్యాంకింగ్ వ్యాపారాన్ని ప్రారంభించే హక్కు వారికి ప్రభుత్వం ఇవ్వడంవల్లనేనని, జాతీయకరణ విధానం ఒక తమాషాగా తయారైందని ఆయన చెప్పారు.

ఇందిర మంత్రివర్గాన్ని కూలద్రోయడం తమ పార్టీ లక్ష్యం కాదని, కాని, ఉభయ కాంగ్రెస్ వర్గాలు ప్రజా వ్యతిరేకమైనవేనని శ్రీ గోపాలన్ చెప్పారు.

పార్లమెంటులోని వివిధ పార్టీల నుంచి వరతులతోకూడిన మద్దతు శ్రీమతి గాంధికి వున్నందున మధ్యంతరం ఎన్నికలకు ప్రస్తుతం అవకాశం వుందని తాను భావించడంలేదని శ్రీ గోపాలన్ చెప్పారు.

భూ సంస్కరణల వల్ల భూమి దున్నేవానికి ఉపయోగం కలగలేదని, భూమినుంచి బలవంతపు తొలగింపులు కొనసాగుతూనే వున్నాయని, భూమి లేని రైతులు చొరవ తీసుకుని అదనపు భూములను, బంజరు భూములను బలవంతంగా ఆక్రమించుకుంటారని ఆయన చెప్పారు.

కేరళలో మధ్యంతరం ఎన్నికలు జరిపితే తమ పార్టీ మెజారిటీ సంపాదిస్తుందని తన విశ్వాసమని ఆయన చెప్పారు.

కేంద్ర పరిపాలనలో రష్యా జోక్యం కలిగించుకుంటున్నదన్న ఆరోపణతో తాను ఏకీభవించనని శ్రీ గోపాలన్ చెప్పారు.

"చీటికీ మాటికీ ప్లేటు ఫిరాయించే శ్రీ చరణ్ సింగ్"

రాజాజీ నిశిత విమర్శ

మద్రాసు, ఫిబ్రవరి 24—తాను ఎవరిని సమర్థించాలి? ఎందుకు సమర్థించాలి? అనే విషయంలో శ్రీ చరణ్‌సింగ్ అవకాశవాదంతో వ్యవహరించడం దేశంలోని నిజాయితీపరులైనవారందరికి చికాకు కలిగిస్తున్నదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి పేర్కొన్నారు.

ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని రాజకీయ పరిణామాలను గురించి ఆయన "స్వరాజ్య" పత్రికలో వ్యాఖ్యానిస్తూ శ్రీ చరణ్‌సింగ్ యు. పి. ముఖ్యమంత్రిపదవిని సంపాదించిన తీరు, ఆయన దేశ ప్రధానివర్గంలో చేతులు కలిపిన పద్ధతి సామాన్య ప్రజలలో రాజకీయాలపట్ల, రాజకీయ వేత్తలపట్ల అనాస్థా నాన్ని కలిగించినదని అన్నారు.

"ఆయన ఏ సిద్ధాంతాన్ని సమర్థించాలి? ఎవరిని సమర్థించాలి? అనే విషయంలో ఎప్పుడు ఎవరి పక్షాన నిలుస్తారో ఆయనకే తెలియదు. ఆయన ఏ పార్టీ నాయకులతో కలుస్తారో, ఏ పార్టీ నాయకులతో క

మిడ్నాపూర్ జిల్లాలో నక్సలైట్ల దురాగతాలు

సామాన్యుల సమితంను హింసిస్తున్నట్టు పశ్చిమబెంగాల్ ఉపముఖ్యమంత్రి వివరణ

కలకత్తా, ఫిబ్రవరి 24—

ఇటీవల మిడ్నాపూర్‌జిల్లాలో పెక్కుమంది సామాన్యులను, జోతేదార్లను నక్సలైట్లు హత్య చేసినట్టు పశ్చిమబెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు వెల్లడించారు.

నక్సలైట్లు హత్యలు చేయడం, తుపాకులను లాక్కొవడం చేస్తున్నారని ఆయన అసెంబ్లీలో ఒక ప్రశ్నకు జవాబుగా వెల్లడించారు. చాలా చోట్ల వారు ధాన్యాన్ని లూటీచేయడం జరిగినప్పటికీ, భూములను బలవంతంగా ఆక్రమించుకున్న ఉదంతాలు అంత ఎక్కువగా లేవని ఆయన వివరించారు.

నక్సలైట్లకు ప్రజల తోడ్పాటు లేదని, వారి చర్యలను ప్రజలు రాజకీయస్థాయిలో ఎదుర్కొనడం జరుగుతున్నదని శ్రీ బసు అన్నారు. వారి దుండగాలను ఎదుర్కొనడానికి మిడ్నాపూర్ జిల్లాలో పోలీసులకు తోడు ఈస్టర్న్ ఫ్రాంటియర్ రైఫిల్స్‌ను నియోగించినట్టు శ్రీ జ్యోతిబసు వెల్లడించారు.

పటాస్కర్ మృతికి లోకసభ సంతాపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—మాజీ గవర్నర్ మాజీ న్యాయశాఖ మంత్రి డాక్టర్ హెచ్.వి. పటాస్కర్ మృతికి నిన్న లోకసభ సంతాపం వెలిబుచ్చింది.

ప్రధాని, శ్రీ థిల్లాన్, వివిధ రాజకీయ పక్షాల నాయకులు శ్రీ పటాస్కర్ సాంఘిక సంస్కరణకు, పార్లమెంటుకు చేసిన అమూల్య సేవలను కొనియాడారు.

ఆయన మృతికి సంతాపాన్ని తెలియచేయడానికి లోకసభ సభ్యులు నేడు నిమిషం పాటు మౌనం పాటించారు.

శ్రీమతి గాంధి మాట్లాడుతూ, సాంఘిక, రాజకీయ రంగాలలో గత 30 సంవత్సరాల నుంచి శ్రీ పటాస్కర్ పాల్గొన్నారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన ప్రగతిశీల దృక్పథం కలవారని, పీడిత ప్రజలకు ప్రత్యేకంగా హరిజనులకు ఆయన చేసిన సహాయం గణనీయమైనదని ఆమె అన్నారు.

శ్రీల హక్కులంటే ఆయనకెంతో ఇష్టమని, హిందూ కోడ్ బిల్లుకు తుది రూపం ఇచ్చినది ఆయనేనని ఆమె చెప్పారు.

ప్రధానమైన విషయాలను గురించి శ్రీ పటాస్కర్ అప్పుడప్పుడు ఆమెకు ఉత్తరాలు వ్రాస్తూ వుండేవారని, కొద్ది రోజుల క్రితమే ఆయన వద్దనుంచి తనకొక లేఖ వచ్చిందని, ఆయన మరణం మహారాష్ట్రకే కాక, యావద్భారత దేశానికి నష్టమని ఆమె వక్కాణించారు.

శ్రీ ధర్మవీర నేత్రదానం

బెంగుళూరు, ఫిబ్రవరి 24— భారత మానవ సేవా సంఘం ఆధ్వర్యాన బెంగుళూర్‌లో కొత్తగా స్థాపించబడిన మింటో కన్ను ఆసుపత్రి, సెంట్ మార్తా ఆసుపత్రులలో ఏర్పాటుచేయబడిన నేత్రదాన కేంద్రాలను మైసూర్ గవర్నర్ శ్రీ ధర్మవీర ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ ధర్మవీర తన మరణానంతరం నేత్రదానానికి అంగీకరిస్తూ ఒక పత్రంపై వ్రాతమంగా సంతకం చేశారు.



గన్ పార్కులో మృతవీరుల స్మారక చిహ్నానికి మేయర్ లక్ష్మీనారాయణ లాంఛనంగా శంకుస్థాపన చేసిన తర్వాత పోలీసులతో జరిగిన సంఘర్షణ

"ఈజిప్టు విజయాల పరిరక్షణకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమే"

—టిటో సన్మాన సభలో నాసర్ ప్రకటన

అశ్వాన్, ఫిబ్రవరి 24—

ఈజిప్టు సాధించిన విజయాల పరిరక్షణకు జరిగే పోరాటం పరిణామాలను ఎదుర్కొనడానికి, ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనడానికి తాను సంసిద్ధంగా వున్నట్టు ప్రెసిడెంట్ నాసర్ ప్రెసిడెంట్ టిటోకు స్వాగతమిస్తూ నిన్న రాత్రి పేర్కొన్నారు.

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో గౌరవార్థం ఏర్పాటుచేసిన ఒక విందులో ఆయన ప్రసంగిస్తూ భయోత్పాతమైన యుద్ధ విధానాలకు ఈజిప్టు భయపడబోదని స్పష్టం చేశారు.

ఈ ఇద్దరు నాయకులు నిన్న మధ్య ఆసియా పరిస్థితిని గురించి చర్చించారు.

సోవియెట్ రష్యా సహాయంతో నిర్మించిన అశ్వాన్ డాము నిర్మాణం దాదాపు పూర్తి అయిందని, ఇది ఈజిప్టు శాంతివాంఛకు చిహ్నమని, కాని, శాంతి, స్వాతంత్ర్యాల శత్రువులు తమ దుష్ట చర్యలద్వారా ఈజిప్టు విజయసాధనను నిరోధించాలని చూస్తున్నారని ఆయన చెప్పారు. కాని, "మేము ఈ సవాలును అంగీకరిస్తున్నాము. ఈ పోరాటం పరిణామాలను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నాము. విజయ మూల్యాన్ని చెల్లించడానికి సిద్ధంగా వున్నాము. కయిరో సమీపంలోని ఫ్యాక్టరీపై బాంబుల ప్రయోగంవంటి దౌర్జన్య చర్యలకు భయపడబోము" అని కూడా శ్రీ నాసర్ అన్నారు.

కయిరో సమీపంలోని మెటల్ ఫ్యాక్టరీపై పన్నెండు రోజుల క్రితం ఇజ్రాయెల్ దాడి చేయడాన్ని ఆయన ప్రస్తావించారు.

ఆక్రమిత అరబ్ భూభాగం నుంచి ఇజ్రాయెల్ ఉపసంహరించుకోవాలని ఆయన స్పష్టంచేశారు.

ఇజ్రాయెల్‌కు అమెరికా రాజకీయంగాను, సైనికంగాను పూర్తి సహాయం చేస్తున్నదని ఆయన ఆరోపించారు.

ఈజిప్టు ఫిరంగి స్థావరాలపై ఇజ్రాయెల్ విమానాల దాడి

సూయెజ్ కాలువ దక్షిణ ప్రాంతంలో

టెల్‌అవీవ్, ఫిబ్రవరి 24— సూయెజ్ కెనాల్ దక్షిణ ప్రాంతంలోని ఈజిప్షియన్ ఫిరంగి స్థావరాలపై నిన్న మధ్యాహ్నం అరగంటసేపు ఇజ్రాయెల్ విమాన దళాలకు చెందిన విమానాలు దాడి చేశాయి.

దాడికి వెళ్ళిన విమానాలన్నీ సురక్షితంగా తమ స్థావరాలకు తిరిగి వచ్చాయని ఇజ్రాయెల్ సైనికాధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇజ్రాయెల్-ఈజిప్టు దళాల మధ్య జరిగిన కాల్పులలో ఒక ఇజ్రాయెల్ సైనికుడు గాయపడినట్టు ఆ ప్రతినిధి చెప్పాడు.

తూర్పు, పశ్చిమ జర్మనీల అధినేతల శిఖరాగ్ర సభ

అవకాశాల అన్వేషణకై ప్రాథమిక చర్చలు

బాన్, ఫిబ్రవరి 24— పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ విల్లీబ్రాంట్, తూర్పు జర్మనీ ప్రధాని విల్లీ స్టోఫ్‌ల మధ్య శిఖరాగ్ర సమావేశం ఏర్పాటుచేయగల అవకాశాల ఎరిగీసకై ఉభయ జర్మనీల అధికారుల సమావేశం మార్చి రెండున జరుగుతుంది.

మార్చి 9-22 తేదీల మధ్య తొమిద్దరం సమావేశమై చర్చించవలసిన విల్లీ బ్రాంట్ తూర్పు జర్మనీ ప్రధాని స్టోఫ్‌కు మరొక ఒక సందేశం పంపారు.

సర్ ఎడ్వర్డ్ లంకోకు శ్రీ పర్సెస్ బర్నీహామ్

గుయానా రిపబ్లిక్ ప్రెసిడెంట్, ప్రధానిగా పదవీ స్వీకారం

జార్జిటౌన్, గుయానా, ఫిబ్రవరి 24— పశ్చిమార్ధ గోళంలో 22వ రిపబ్లిక్‌గా అవతరించిన గుయానా రిపబ్లిక్‌కు, అక్టింగ్ గవర్నర్ జనరల్‌గా పనిచేస్తున్న సర్ ఎడ్వర్డ్ లంకోకు ప్రమాణ స్వీకారం చేశారు.

పీపుల్స్ నేషనల్ కాంగ్రెసు నాయకుడు శ్రీ పర్సెస్ బర్నీహామ్ నూతన రిపబ్లిక్ మొదటి ప్రధాన మంత్రి అయ్యారు.

నూతన రిపబ్లిక్ అవతరణోత్సవం సందర్భంగా అన్ని దౌతులకు, అన్ని రంగాలకు చెందిన సుమారు 35 వేల మంది ప్రజలు క్వీన్ ఎలిజబెత్ నేషనల్ పార్కు వద్ద చేరారు.

గుయానా రిపబ్లిక్ బ్రిటిష్ కామన్ వెల్త్‌లో సభ్య దేశంగా ఉంటుంది.

అక్టింగ్ ప్రెసిడెంట్‌గా పదవీ స్వీకారం చేయకముందే, సర్ ఎడ్వర్డ్, రాజరిక విధానం రద్దు అయ్యి, గుయానా రిపబ్లిక్‌గా అవతరించినట్టు ప్రకటించారు.

మనాలో ఉన్నత ఉద్యోగుల తొలగింపు

ప్రభుత్వం సంజాయిషీ యివ్వాలని ప్రతిపక్షాల విజ్ఞప్తి

అక్రా, ఫిబ్రవరి 24—గత వారాంతంలో పెక్కు మంది ఉన్నత జూనియర్ ప్రభుత్వోద్యోగులను హఠాత్తుగా ఉద్యోగాల నుంచి తొలగించినందుకు సంజాయిషీ చెప్పకోవలసిందని ఘానాలోని ప్రతిపక్ష పార్టీలు నిన్న ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరాయి.

ఆ ప్రకటనపై ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ సి. కె. అగ్మా సంతకం చేశారు. ఎంతమందిని ఉద్యోగాల నుంచి తీసివేసింది తెలియజేయాలని కూడా ఆ ప్రకటనలో కోరారు.

ఉద్యోగాలనుంచి తొలగించిన వారిలో ప్రభుత్వ పత్రికా కార్యాలయాలలోను, సమాచార, రేడియో కమ్యూనికేషన్ల శాఖలలో పనిచేసేవారు, పోలీసుశాఖలో కొంతమంది ఉన్నట్టు నమ్మకమైన వర్గాలద్వారా తెలుస్తున్నది.

భారత ప్రతినిధివర్గం రావల్పిండి ఆగమనం

రావల్పిండి, ఫిబ్రవరి 24—భారత, పాకిస్తాన్ దౌత్యాధ్యక్షుల గంగానది జలాల పంపిణీ విషయమై చర్చలు జరిపే నిమిత్తం భారత ప్రతినిధివర్గం నిన్న ఇస్లామాబాదుకు వచ్చింది.

ఈ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ వి. సి. వారి తమ సహాయకులతో చర్చలలో పాల్గొనడానికి వచ్చామని చెప్పారు.

ఉభయదేశాలమధ్య గత అక్టోబరులో ఒక సారి చర్చలు జరిగాయి.

"విదేశీ బ్యాంకుల జాతీయకరణ ప్రతిపాదనలేదు"

లోక్‌సభలో శ్రీ సేఠీ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24— ప్రయివేట్ రంగంలోని చిన్న బ్యాంకులను, విదేశీబ్యాంకులను జాతీయంచేసే ప్రతిపాదన ఏదీలేదని కేంద్ర ఆర్థిక శాఖ స్టేట్‌మంత్రి శ్రీ పి. సేఠీ నిన్న లోకసభలో చెప్పారు.

శ్రీ హిమత్‌సింకా ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

సాధారణ భీమా జాతీయకరణకు సంకల్పించాలని అని శ్రీ ఎస్. కింది ప్రశ్నించగా ఇటువంటి విషయాలలో ప్రభుత్వ సంకల్పం గురించి వెల్లడించడం సంప్రదాయ విరుద్ధమవుతుందని శ్రీ సేఠీ అన్నారు.

గంజాయి దొంగరవాణా కేసు

క్షుణంగా దర్యాప్తు జరగగలదని రాజ్యసభలో మంత్రి హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24— ఇటీవల బహిర్గతమైన భారీ గంజాయి దొంగరవాణా కేసుపై క్షుణంగా దర్యాప్తు జరగగలదని, దోషులు ఎంతఉన్నత పదవిలో వున్నప్పటికీ వారిపై చర్యగైకొనడం జరుగుతుందని నేతి నన్ని రాజ్యసభలో హామీ యిచ్చారు.

"కీలకమైన ప్రాంతాలు, స్థలాలలో" దర్యాప్తు జరుగుతున్నదని, ఈ దశలో మరిన్ని వివరాలు తెలియజేయడం భావ్యం కాదని శ్రీ సేఠీ అన్నారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎ. ఫి. మణి మరి ముగ్గురు ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి కేంద్రమంత్రి ప్రత్యుత్తరమిస్తూ గంజాయి దొంగరవాణా కేసులో జపాన్ విమానసంస్థకు జోక్యంకందని, ఈ సంస్థ ద్వారానే ఈ సరుకుల రవాణాను నమోదు చేశారని చెప్పారు.

గంజాయి దొంగరవాణాకు బుక్ చేసిన భారత్ ఎక్స్‌పోర్ట్సు సంస్థ గురించి దర్యాప్తు జరుగుతున్నదని. ఈ కంపెనీ కార్యాలయం ఎక్కడ వున్నదో ఇంతవరకు అమాకీ తెలియలేదని కేంద్రమంత్రి చెప్పారు.

ఈ సందర్భంగా జరిగిన చర్చలో శ్రీ భూపేష్‌గుప్తా (మితవాద కమ్యూనిస్టు) పార్లమెంటు న్యూఢిల్లీలో ఢిఫెన్స్ కాలనీలో దర్యాప్తు జరుగుతున్న దృష్ట్యా, ఈ కుంభకోణంలో ఉన్నత వ్యక్తుల జోక్యం కలదని స్పష్టమవుతున్నదని చెప్పారు.

డాక్టర్ భాయి మహావీర్ (జనసంఘ్) ప్రసంగిస్తూ, దొంగరవాణాను అరికట్టేందుకు సమగ్ర పథకం రూపొందించాలని సూచించారు.

ఇండియా, మారిషస్ దేశాల మధ్య వాణిజ్యం

అధికారుల చర్చలవల్ల పెరిగే అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24— ఉభయ దేశాల అధికార ప్రతినిధివర్గాల మధ్యచర్చలు జరిగిన ఫలితంగా, ఇండియా- మారిషస్ దేశాల మధ్య వాణిజ్యం పెరిగే అవకాశాలు ఎక్కువైనాయి.

ఉభయ ప్రతినిధి వర్గాల మధ్య నాలుగు రోజులపాటు జరిగిన చర్చల అనంతరం నిన్న విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో, పెక్కు నిర్దిష్ట వస్తువుల జాబితాను ఉభయ దేశాలు తయారు చేసినట్టు ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఉభయదేశాలు సంయుక్తంగా పరిశ్రమలు నెలకొల్పడానికగల అవకాశాలను గురించి కూడా వారు చర్చించారు. నూతన పరిశ్రమలు నెలకొల్పడంలోను ఆర్థిక ఎరిగిలిని మెరుగుపరచుకోడానికి మారిషస్‌కు భారత దేశం, నిపుణులను, యంత్రాలను, సలహాలు ఇవ్వడంద్వారా తోడ్పడే సమస్యను గురించి ఎరిశీలించడానికి అంగీకరించారు.

రాష్ట్రపతి శ్రీ గిరి 28న నేపాల్ రాక

రాకుమారుని వివాహం సందర్భంగా

ఖట్మండూ, ఫిబ్రవరి 24— నేపాల్ రాకుమారుడు శ్రీ వీరేంద్ర విక్రమ వివాహోత్సవానికి హాజరయ్యేందుకు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి వచ్చే 28 వ తేదీన ఇక్కడకు వస్తారని, విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి నిన్న ఇక్కడ తెలియజేశారు.

భారతదేశం నుంచి వచ్చే అధికార ప్రతినిధివర్గంలో శ్రీ శ్రీమన్, శ్రీమతి నారాయణ్, ఒరిస్సా బెంగాల్ మాజీ గవర్నరు శ్రీకృష్ణ రావు ఎన్నజానాయకుడు, శ్రీ భగవాన్ సహాయ్, సినీనటులు దేవానంద్ దంపతులు వున్నారు. వ్యక్తిగాను ఇంకా అనేకమంది ఈ ఉత్సవానికి హాజరయ్యారు.

మొదటి కార్యక్రమం "స్వయంవర్" ఉత్సవం

ఖట్మండూ, ఫిబ్రవరి 24—నేపాల్ రాకుమారుడు వీరేంద్ర విక్రమ్ వివాహ మహోత్సవ కార్యక్రమాలలో మొదట కార్యక్రమం "స్వయంవర్" ఉత్సవం నిన్న జరిగింది.

ఈ సందర్భంగా 24 ఏళ్ళ రాకుమారుడు వీరేంద్ర 24 సంవత్సరాల రాకుమార్తె ఐశ్వర్య రాజ్యలక్ష్మి దేవి దాడీపు, వజ్రపు ఉంగరాలు మార్చుకున్నారు. ఈ సమయంలో 101 సార్లు ఫిరంగులు మ్రోగినవి.

ఈ ఉత్సవం సింహ దర్బార్‌హాలులో జరిగింది.

అంతకుముందు రాజు, రాణి, రాకుమారుడు ఊరేగింపుగా వస్తూపుంటే వేలాది ప్రజలు సందర్శించారు.

వారం రోజులపాటు జరిగే వివాహ వేడుకలకు హాజరయే ప్రముఖులలో భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, లావోస్ రాజదంపతులు గ్లూసవూర్ రాకుమారుడు, అమెరికా సెనెటర్ విలియం స్పాన్‌బీ. ఎపాన్ రాకుమారుడు, రాకుమార్తె కూడా వున్నారు.

డాక్టర్ అమూల్యచంద్ర ఉకిల్ మరణం

కలకత్తా, ఫిబ్రవరి 24— ప్రసిద్ధ క్షయ రోగ నిపుణుడు డాక్టర్ అమూల్య చంద్ర ఉకిల్ గత రాత్రి గుండెపోటు వల్ల మరణించారు. ఆయన వయస్సు 82 సంవత్సరాలు.

క్షయ వ్యాధి గురించి ఆయన చేసిన పరిశోధనలో డాక్టర్ ఉకిల్‌కు అంతర్జాతీయ ఖ్యాతి వున్నది.

"పౌరవిమానాలపైదాడులకు అరబ్ దేశాలదే బాధ్యత"

పాలస్తీనా సంస్థలకు ఇజ్రాయెల్ ప్రధాని విజ్ఞప్తి

వాషింగ్టన్, టెల్ అవీవ్‌లు దుష్ప్రచారం చేస్తున్నవని మాస్కో నిశితవిమర్శ

యెరూసలెం, ఫిబ్రవరి 24—

పౌర విమానాలపై దాడికి కారకులైన గెరిల్లా సంస్థలకు రక్షణ యిస్తున్న అరబ్ దేశాలపై సమర్థవంతమైన చర్య తీసుకోవాలని ఇజ్రాయెల్ ప్రధాని శ్రీమతి గోల్డా మీర్ ప్రపంచ దేశాలకు నిన్న విజ్ఞప్తిచేశారు.

పశ్చిమానియాలోని అన్ని విమానయాన సంస్థల విమానాలు సురక్షితంగా ఎగరాలని ఇజ్రాయెల్ కోరుతున్నదని, ఇందుకు ఇజ్రాయెల్‌ను మినహాయించడానికి అంగీకరించదని ప్రధాని చెప్పారు

టెల్‌అవీవ్ వెడుతున్న స్విస్ విమానం ఉత్తర స్విట్జర్‌లాండ్‌లో కూలిపోయిన విషయం గురించి పార్లమెంటులో ప్రత్యేక ప్రకటనచేస్తూ ప్రధాని ఈవిషయంచెప్పారు.

ప్రధాన అంతర్జాతీయ విమానయాన సంస్థల అధికారులతో చర్చలు జరిపిన తరువాత ఆమె పార్లమెంటులో ప్రసంగిస్తూ, ఆకాశంలో ఇటీవల జరుగుతున్న విమాన ప్రమాదాలకు బాధ్యత అరబ్ దేశాలదేనని శ్రీమతి గోల్డామీర్ ఆరోపించారు.

అరబ్ పత్రికల విమర్శ

బీరూట్, ఫిబ్రవరి 24— గత శనివారం నాడు జరిగిన స్విస్ విమాన ప్రమాదానికి పాలస్తీనా కమాండోస్ కారణమని అరోపిస్తూ, ఇజ్రాయెల్, అరబ్ వ్యతిరేకద్వేషాన్ని రెచ్చగొడుతున్నదని అరబ్ పత్రికలు నిన్న ఆరోపించాయి.

ప్రమాదానికి లోనైన ఆ విమానంలో ప్రేలుడుకు ఇజ్రాయెల్ పాత్రకూడా ఉండవచ్చునని బీరుట్‌లోని లిస్సాన్ ఉమ్-హాల్ పత్రిక సూచించింది.

ఆ విమాన ప్రమాదానికి అరబ్‌ల బాధ్యత ఏమీలేదని అరబ్ పత్రికలు తెలియజేశాయి.

మాస్కో విమర్శ

మాస్కో, ఫిబ్రవరి 24—స్విస్ విమాన ప్రమాదానికి అరబ్ గెరిల్లాలు కారణమని వచ్చిన వార్తలు, అమెరికా, ఇజ్రాయెల్, చేస్తున్న నిందా ప్రచారమని సోవియెట్ అధికార వార్తా సంస్థ టాస్ నిన్న వ్యాఖ్యానించింది.

ఆ విచ్ఛిన్న చర్యకు పాలస్తీనా సంస్థ బాధ్యురాలని ఒక కట్టు కథను అల్లారని, ఆ కట్టుకథను ఇజ్రాయెల్ మాత్రమే కాకుండా, అమెరికాకూడా ఉపయోగించుకొని, "అమాయకులైన ప్రయాణీకులపై దౌర్జన్య చర్యలను అంతంచేయడానికి అంతర్జాతీయంగా ప్రయత్నాలు జరుగాలని కోరుతూ అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి ప్రకటించారని కూడా ఆ వార్తా సంస్థ తెలియజేసింది.

ఈ "నింద" ఇజ్రాయెల్‌కు, అమెరికాకు అవసరమని కూడా ఆ సంస్థ తెలియజేసింది.

అరబ్ పౌరులపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల నుంచి ప్రపంచదృష్టి మరల్చడానికి, ఇజ్రాయెల్‌కు నూతన ఆయుధాలను సరఫరా చేయడాన్ని సమర్థించుకోడానికి, ఈప్రచారం ప్రారంభించినట్టు ఆ వార్తా సంస్థ తెలియచేసింది'

స్విస్ ప్రభుత్వం చర్యలు

బర్న్, ఫిబ్రవరి 24— స్విట్జర్‌లాండ్‌లో ఉన్న అరబ్ జాతీయులపైన, తమ దేశం రావాలనుకుంటున్న వారిపైన గట్టి నిఘా ఉంచాలని స్విస్ ప్రభుత్వం నిన్న ఉత్తరువులు జారీచేసింది.

వీలైనంత తొందరలో అంతర్జాతీయ విమాన యాన భద్రతా మహాసభ జరపాలని కూడా కోరింది.

స్విట్జర్‌లాండులోని విదేశీయులందరిపైన గట్టి నిఘా ఏర్పాటుచేయాలని కూడా స్విస్ ప్రభుత్వం ఉత్తరువు జారీ చేసింది.

పాలస్తీనా కమాండో సంస్థ ఖండన

జెనీవా, ఫిబ్రవరి 24—గత శనివారం నాడు జరిగిన విమాన ప్రమాదానికి తమకెలాంటి సంబంధం లేదని పాలస్తీనా కమాండో సంస్థ అల్‌ఫతా నేడు ఇక్కడ ప్రకటించింది.

సింహళం గవర్నర్ జనరల్ బొంబాయి రాక

బొంబాయి, ఫిబ్రవరి 24— సింహళం గవర్నర్ జనరల్ విలియం గొల్లప అయన సతీమణి ఇట్మండు మొదలు ఇక్కడకువచ్చారు.

శుక్రవారం నాడు నేపాల్ యువరాజు వీరేంద్ర వివాహం ఇట్మండూలో జరుగనున్న సందర్భంలో అయన పాల్గొంటున్నారు.

"అగ్రరాజ్యాలు చర్చలలో పాల్గొనకుండా వియత్నాం యుద్ధం అంతం కాదు"

—ఫ్రెంచి ప్రెసిడెంట్ స్పష్టీకరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 24—

చైనా, ఇతర అగ్రరాజ్యాలు చర్చలలో పాల్గొనకుండా వియత్నాం యుద్ధం అంతంకాదని ఫ్రెంచి ప్రెసిడెంట్ జార్జెస్ పాంపిడో నిన్న ఇక్కడ చెప్పారు.

యు.ఎస్. న్యూస్, వర్ల్డ్ రిపోర్టు పత్రికకు యిచ్చిన యింటర్వ్యూలో అయన ఈ విషయం చెప్పారు.

"యుద్ధం అంతం కావాలని మొట్టమొదటగా కోరుతున్నాను. అయితే రాజకీయ మార్గద్వారా మినహా అది వాస్తవంగా అంతం కాదు. ఎత్తుకంగా యుద్ధంలో పాల్గొనే దేశాలేగాక, ఆ సమస్యపట్ల ఆసక్తి కలిగిన అగ్ర రాజ్యాలన్నీ ఆ చర్చలలో పాల్గొనాలి' అని శ్రీ పాంపిడో అన్నారు. ఉదాహరణకు చైనా అని ఆయన చెప్పారు.

ప్రెసిడెంట్ నిక్సన్‌తో చర్చలు జరపడానికి ఫ్రెంచి ప్రెసిడెంట్ ఇక్కడకు వచ్చారు. మాజీ ఇండోచైనా దేశాలైన లావోస్, కంబోడియా, ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం, ఇండిపెండెంట్ దేశాలుగా ఉండాలని, వాటిని బలవంతంగా తిరిగి బక్కం చేయడానికి లేక కలిసి ఉండేటట్టు చేయడానికి ప్రయత్నించకూడదని తాను నమ్ముతున్నానని ఆయన చెప్పారు.

అమెరికన్ యూదుల ప్రదర్శన

అధికారిత్వ అమెరికాలో ఎర్పరిచిన దానికి శ్రీ పాంపిడో నిన్న ఇక్కడకు వచ్చిన ప్పుడు, సభ్యులు లనియోరా ఫ్రాన్స్ అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా అయిదు వేలమంది అమెరికన్ యూదులు వైట్‌హౌస్ ఎదుట ప్రదర్శనలు జరిపారు.

శ్రీ పాంపిడో, అడుసు బృందం అమెరికా సైనిక హెలికాప్టర్‌పై నిన్న కాంప్ సర్ క్రేస్, త్రవ్వక యంత్రాలు, రిడక్షన్ గేర్స్ కొనుగోలు చేయడానికి సోవియెట్ యూనియన్ అంగీకరించింది.

ఈ విషయాన్ని పారిశ్రామికాభివృద్ధి శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. రఘునాథరెడ్డి నిన్న రాజ్యసభలో తెలియజేశారు. ఇండో - సోవియెట్ ఆర్థిక సహకారం 15 వ వార్షికోత్సవాలలో పాల్గొనడానికి ఇక్కడకు వచ్చిన సోవియెట్ విదేశ వ్యవహారాల ఆర్థిక కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ స్కచ్‌కోవ్‌తో ప్రభుత్వం జరిపిన చర్చలను గురించి ఒక ప్రకటన చేస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

సోవియెట్ సహకారంతో నిర్మించిన ఉత్పత్తి చేయడానికి సంస్థలను వీటిని గురించి ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ రెడ్డి చెప్పాడు.

సోవియెట్ సహకారంతో నిర్మించిన పరిశ్రమలలో ఉత్పత్తి అయిన సరుకులకు, మూడవ దేశానికి ఎగుమతి చేయడానికి గల అవకాశాలను గురించి నిపుణుల వివరంగా పరిశీలన చేయడానికి కూడా అంగీకరించినట్టు మంత్రి చెప్పారు.

కోటి రూబుల్స్ విలువగల యంత్రాలు

కొనుగోలుకు రష్యా అంగీకరించినట్టు రాజ్యసభలో మంత్రి శ్రీ రఘునాథరెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 — దీర్ఘకాల ప్రాతిపదికపై భారతదేశం నుంచి సంవత్సరానికి కోటి రూబుల్స్ విలువగల కంటెయినర్ క్రేన్స్, త్రవ్వక యంత్రాలు, రిడక్షన్ గేర్స్ కొనుగోలు చేయడానికి సోవియెట్ యూనియన్ అంగీకరించింది.

ఈ విషయాన్ని పారిశ్రామికాభివృద్ధి శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. రఘునాథరెడ్డి నిన్న రాజ్యసభలో తెలియజేశారు. ఇండో - సోవియెట్ ఆర్థిక సహకారం 15 వ వార్షికోత్సవాలలో పాల్గొనడానికి ఇక్కడకు వచ్చిన సోవియెట్ విదేశ వ్యవహారాల ఆర్థిక కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ స్కచ్‌కోవ్‌తో ప్రభుత్వం జరిపిన చర్చలను గురించి ఒక ప్రకటన చేస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

సోవియెట్ సహకారంతో నిర్మించిన ఉత్పత్తి చేయడానికి సంస్థలను వీటిని గురించి ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ రెడ్డి చెప్పాడు.

సోవియెట్ సహకారంతో నిర్మించిన పరిశ్రమలలో ఉత్పత్తి అయిన సరుకులకు, మూడవ దేశానికి ఎగుమతి చేయడానికి గల అవకాశాలను గురించి నిపుణుల వివరంగా పరిశీలన చేయడానికి కూడా అంగీకరించినట్టు మంత్రి చెప్పారు.

బొంబాయిలో మైసూర్ నాయకుల దిష్టిబొమ్మలు దగ్ధం

బొంబాయి, ఫిబ్రవరి 24— మహారాష్ట్ర, మైసూర్ సరిహద్దు వివాదంపట్ల మైసూర్ నాయకుల వైఖరికి నిరసనగా శివసేన సభ్యులు మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్, మరికొందరు మైసూరు నాయకుల దిష్టిబొమ్మలను మొన్న ఇక్కడ దగ్ధంచేశారు.

నెలకు రు. 10 ల వాయిదాపై

ఆల్ వర్ల్డ్ స్టాండర్డ్ ట్రాన్సిస్టర్ (జపాన్ మోడల్) డబుల్ స్పీకర్ 3 బాండ్స్, 8 ట్రాన్సిస్టర్లు వైట్ లాంప్‌లో ఫిట్ చేయబడిన ట్రాన్సిస్టర్ ప్రతి ఎట్టణమునను, నగరమునను పంపబడును. ఇండియాధర రు.300/-. ఆర్డరు ఇంగ్లీషులో పంపండి.

Allied Trading Agencies, (AJ) P. B No 2123, Delhi-7.

సర్టిఫికేట్ ప్రకటనలు

కావలెను

మందపాకాల ఎల్. సి. యం. అప్పర్ ప్రైమరీ స్కూలులో ఎనిచేయుటకు ప్రైవింగ్ పాండిన తెలుగు ఎండిట్ కావలెను. కర స్పాండెంట్, ఆర్. సి. యం. స్కూల్సు, అవిగిడ్డ, దివి తాలూకాకు దరఖాస్తు చేయు వలెను.

పుస్తకము

"అపనాతన కుటీర పరిశ్రమలు" తెలుగు పుస్తకము. అనేక లాభదాయకమైన 'కుటీర పరిశ్రమల' వివరములు వ్రాసినారు. దీనివల్ల దాదాపుపైని ఎతి నెలా వేలకువేలు సంపాదించుచున్నారు. దీనియందు 960 పుటలు ఉన్నవు. వెల రు.15-50 తపాలాఖర్చు 2-00.

Cottage Industry (AJV-15 P B No 1262, Anguri Bagh Market, Delhi-6

1970 మార్చి నెలకు వేలము ప్రోగ్రాం

1. తేదీ & కాలము : 2-3-1970 ఉ॥ గం. 10.00లకు.

వేలము ప్రదేశము : సి.పి.డి. దేహూరోడ్ (స్టోర్స్, సెంట్రల్ ఆర్మ్‌డ పోర్సెస్ మెకానికల్ డిపో, కిర్కీ, పూనా ప్రాంతం)

స్టోర్సు: కారు 5 cwt. 4×4 Mod. వర్ 2 sthr. విల్లీస్-1, ట్రైలర్ 4 wh. 1t. wt. మెడికల్ 2 sthr. కార్టర్-8, లారీ 3 టన్నులు 6×4 వింబూ-అల్పూజ్ (స్పేర్ మెంటు)-1; లారీ 3టన్నులు 4×2 మాచీ టైపు-1; ట్రక్కులు 1 టన్ను 4×4 AMD. 4 sthr. డాడ్జి-2, ట్రాక్టర్ 4×2-6 టన్నులు బెడ్‌ఫోర్డు స్కామెల్-1; క్రేన్స్ మొబైలు whld-11 మొబైలైన ఆర్మీ వాహనాలు.

2 తేదీ అండ్ కాలము : 3-3-1970-ఉ॥ గం. 10-00 లకు

వేలము ప్రదేశము. సదరన్ కమాండ్ స్టేషనరీడిపో, ఘోర్‌పురి, పూనా.

స్టోర్సు: 1. రెమింగ్‌టన్ ప్లాండర్డ్, హెర్మస్, ఇంపీరియల్‌హెర్మస్, బార్‌లాక్, వుడ్‌స్టాక్, హోల్డా, రాయల్‌హోల్డా,—టైపురైటర్లు—1323 2. డ్రాప్లికేటింగ్ మెషిన్‌లు-348, 3. కావలసిన ఉపకరణములతో ఆఫీసు అప్లయిన్‌సెస్ అండ్ ఎక్విప్‌మెంట్స్

3 తేదీ అండ

ఏప్రిల్‌లో ఆగ్నేయాసియాకు బ్రిటిష్ సేనల తరలింపు

రక్షణ శాఖ మంత్రి డెనిస్ హీలే వెల్లడి

కామన్వెల్త్ భాగస్వాముల రక్షణ కృషికి తోడ్పాటు కొనసాగించగలమని వివరణ

లండన్, ఫిబ్రవరి 24 —

వచ్చే సంవత్సరం బ్రిటన్ సేనల ఉపసంహరణ తరువాత కూడా కామన్వెల్త్, భాగస్వాముల రక్షణ కృషిలో పాల్గొనగలమని మిత్రులకు, శత్రువులకు కూడా తెలియజేసే నిమిత్తం బ్రిటన్ ఆగ్నేయాసియాకు సైనిక దళాలు పంపుతుంది.

మూడు నెలలపాటు జరగనున్న సైనిక విన్యాసాలకు పరేనియా, థాయ్‌లాండ్ సరిహద్దులలో కమ్యూనిస్టుల లక్రమ ప్రవేశాలవల్ల ప్రస్తుతం ఉత్పన్నమవుతున్న అనిశ్చితులకు సంబంధం లేదని రక్షణ శాఖా మంత్రి డెనిస్‌హీలే చెప్పారు.

ఏది ఏమైనప్పటికి వచ్చే జూన్‌లో ఆస్ట్రేలియా, బ్రిటన్, మలేసియా, న్యూజిలాండ్, సింగపూర్‌లకు చెందిన 35 వేలతో జరిగే యుద్ధవిన్యాసాలకు ప్రస్తుతపరిస్థితులతో పోలికలున్నాయి.

బ్రిటన్ అవసరమైనప్పుడు తన సేనలను ఆగ్నేయాసియాకు ఎంతత్వరగా పంపగలవో ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న ఈ విన్యాసాలలో రుజువు చేస్తాయని హీలే చెప్పారు.

జంటనగరాలలో బంద్

(1 వ పేజీ తరువాయి)

కూడా నేడు ఉపవ్యాపారాన్ని నిలిపివేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు చాలా తక్కువగా క్లాసులకు హాజరయ్యారు. జంటనగరాలలోని విద్యాసంస్థలన్నీ మూసి వేయబడినాయి.

ఆర్. టి. సి. ఉద్యోగులపై అందోళన కారులు రాళ్ళవాన కురిపించారు.

సికింద్రాబాద్‌లోని క్లాక్‌టవర్ పార్కులో మృత వీరుల స్మారక చిహ్నాల శంకుస్థాపన ఉత్సవం సందర్భంగా ప్రజా సీ కాసికి ఇబ్బంది కలుగకుండా కొన్ని రూట్ బస్సులను సికింద్రాబాద్ సూపర్‌బజార్ మార్గంగా మళ్లిస్తున్నట్టు ఆర్. టి. సి. నేడొక ప్రకటన చేసింది.

సికింద్రాబాద్ స్టేషన్ నుంచి అల్వాల్‌కు పోయే రూట్‌నందు నాల్గుబస్సులు, మౌలాలీకి పోయే 60 నంబరు రూట్ బస్సులు, సకల్ నగర్ పోయే 7 సి. రూట్ బస్సులు సూపర్ బజార్ మార్గంగా మళ్లింపబడ్డాయి.

ఈ మార్పులు ఉదయం పదిగంటలనుంచి అమల్లోకి వచ్చాయి.

బేగంబజార్‌లో కొందరు కాలేజీ విద్యార్థులు రాళ్ళు చువ్వడంవలన వారిని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించవలసి వచ్చిందని పోలీసు కమీషనర్ (శ్రీ అబ్దుల్ సలాం) పత్రికలవారికి తెలియచేశారు.

ఈ సందర్భంగా ఆపగుడు పోలీసులకు గాయాలు తగిలాయి.

నారాయణగుడా, చింతల బస్తీ, గౌలిగూడ, సంతోష్ పురం, ఘాస్‌మండి, గాంధి హాస్పిటల్ మండు, రాం నగర ప్రాంతాలలోను రోడ్ల పైన బండలుపేశారని, టీలిని తీసివేయడం, రాళ్ళు చువ్వే గుంపులను అదుపులోకి తేవడం జరిగిందని పోలీస్ కమిషనర్ వివరించారు.

ఈ సందర్భంగా కొందరిని అరెస్టు చేయడం కూడా జరిగిందని ఆయన అన్నారు.

గిన్నిచౌరా ప్రాంతంలో ప్రదర్శకులు రాళ్ళు రువ్వినందువలన వాళ్ళను అదుపు చేసే ప్రయత్నంలో ఒక పోలీసు ఇన్ స్పెక్టర్ [illegible] పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

మధ్యాహ్నం ఒంటిగంట తరువాత నగరంలో పరిస్థితి అదుపులోకి వచ్చిందని అన్నారు.

శాసనసభ్యులపై బంద్ ప్రభావం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 24 — తెలంగాణా బంద్ సందర్భంగా ఆర్. టి సి అధికారులు బస్సులను నడపడాన్ని ఉపసంహరించుకొనడంతో నేటి సాయంత్రం సమావేశం కానున్న శాసనసభకు రావడానికి శాసన సభ్యులు టాక్సీలపైనా, జీపులపైనా రావలసి వచ్చింది.

శాసనసభ సమావేశ కాలంలో శాసన సభ్యులు, మండలికి సభ్యులను చేరవేయడానికి రెండేసి బస్సులు కొన్నట్లు ఆర్ టి సి. వారు నడిపేవారు. నేడు వాటిని కూడా ఉపసంహరించుకున్నారు.

శాసనసభలో ప్రేక్షకుల గ్యాలరీలో కూర్చొనడానికి నేడు ప్యాసులు ఇవ్వడం లేదు

ఉదయం ఎది గంటల నుంచి బస్సులు నడపడం ఉపసంహరించుకొనడంతో ఉద్యోగులు తమ కార్యాలయాలకు పొదవారులై వెళ్ళవలసి వచ్చింది టాక్సీలు, అబోర్టిక్రాలవారు మీటర్ల రేట్‌పై రావడానికి నిరాకరిస్తున్నారు రిక్షావారు అధికమైన డబ్బుగాక కాని రావడం లేదు

21 ఆర్.టి.సి. బస్సులకు నష్టం

మొత్తం 21 ఆర్. టి. సి బస్సులపై రాళ్ల దెబ్బ, నష్టం కల్గించారు. వాటిలో నగరం బస్సులు తీవ్రంగా దెబ్బతిన్నాయి ఈ తీవ్ర ఘటనలు హెచ్చుగా హిమాయత్ నగర్, సల్లగుండ నారాయణ గుడాలలో జరిగాయి.

రాంపల్లి వద్ద బస్సులపై రాళ్ల దెబ్బ తగ్గిన సంగతి పోలీసులు తెత్తాలో తరిమి కొట్టారు.

పిర్‌ఖాన వద్ద రెండు పెట్రోలు బంకులపై దాడి జరిగింది.

జంటనగరాలలో లారీల, ట్రక్కుల కదలికపై నిషేధం

రేపు ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి ఎనిమిదివరకు జంటనగరాలలోని పబ్లిక్ వీధులు, రహదారులమార్గాలలో ప్రయాణించు, పబ్లిక్ వాహనాలు, (లారీలు, ట్రక్కులు) కంట్రాక్ట్ వాహనాల కదలికను పోలీసు ప్రస్తుతానికి బడ్జెట్టులో ఎలాంటి ప్రతిపాదన

క్లిష్ట పరిస్థితిలో కేంద్రం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—కేంద్రంలో ప్రధాని ఇందిరా గాంధి ప్రభుత్వాన్ని బలపర్చుతున్న మూడు వామపక్ష పార్టీలు నేడు రైలు ప్రయాణీకుల చార్జీల పెంపుదలకు ప్రతిపాదన పెట్టడంతో ఇరకాటంలో పడినట్లయింది.

ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకొనకపోతే కేంద్రంలో ప్రభుత్వాన్ని కూలద్రోయడానికికూడా వెనుకాడమని పి. ఎస్. పి. నాయకుడు శ్రీ ద్వివేది ప్రకటించారు.

ఈ మూడు పార్టీలు, (అతివాద,మితవాద కమ్యూనిస్టు పార్టీలు, పి. ఎస్. పి.) వ్యతిరేకంగా ఓటుచేస్తే కేంద్రప్రభుత్వం పతనం తప్పదని పరిశీలకులు భావిస్తున్నారు.

పి. ఎస్. పి. ప్రాతికూల్యం

బొంబాయి, ఫిబ్రవరి 23— మూడవ తరగతి ప్రయాణీకుల చార్జీల పెంపుదల ప్రతిపాదనకు వ్యతిరేకంగా తాము ఓటు చేయగలమని పి.ఎస్.పి. నాయకుడు శ్రీ ఎస్.ఎస్. ద్వివేది నేడుప్రకటించారు.

ఈప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించాలి.

తదితర ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు కూడా చార్జీలపెంపుదలను తీవ్రంగా విమర్శించారు.

మార్క్సిస్టుల ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23.ప్రయాణీకుల, రవాణా ఛార్జీల పెరుగుదలకుప్రతిపాదించిన 1970–71 రైల్వే బడ్జెట్టుకు వ్యతిరేకంగా లోకసభలోని 19 మంది సభ్యులతో కూడిన మార్క్సిస్టు వర్గం ఓటు చేయగలదని మార్క్సిస్టు ఎం. పి. శ్రీ కె. అనందన్ నంబియార్ నే డిక్కడ వెల్లడించారు.

ఈ సందర్భంగా ఇందిరా గాంధిప్రభుత్వం ఓటమి పొందినప్పటికి తమ పార్టీ లక్ష్యపెట్టదని ఆయన అన్నారు.

లోకసభకో 24 మంది సభ్యులు గల మితవాద కమ్యూనిస్టు పార్టీ కూడా బడ్జెట్టును నిరితంగా విమర్శించింది. పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్.ఏ. డాంగే ఒకప్రకటన చేస్తూ, ప్రయాణీకులచార్జీల పెరుగుదలను తమ పార్టీ వ్యతిరేకిస్తుందని తెలిపారు,

రెవిన్యూ లోటును భర్తీ చేయడానికి ప్రయాణీకుల చార్జీలను పెంచడం సమంజసంకాదని ఆయన అన్నారు. ఇది అనవసరమైన చర్య అని ఆయన పేర్కొన్నారు.

ప్రయాణీకుల చార్జీల పెంపుదల ప్రతిపాదనలను కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకించగలదని ఆయన అన్నారు.

బీహార్ గవర్నర్ నివేదికలు రాజ్యసభకు సమర్పణ

ప్రతిపక్ష సభ్యుల అభ్యర్థన దృష్ట్యా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—

ప్రభుత్వం నేడు రాజ్యసభలో ప్రతిపక్షం లభ్యర్థనను అంగీకరించి, బీహారులో రాష్ట్రపతి పాలన రద్దుకు ముందు ఆ రాష్ట్ర గవర్నర్ పంపిన రెండు నివేదికలను సభ ఎదుట పుంచింది.

స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ ఎస్. జి. రంగా ప్రసంగిస్తూ రాజకీయ ప్రయోజనాలు తీవ్రంగా దిగజారి పోయన్నాయని. "తమ అక్రమ రాజకీయాలకు" ఏనాడైన అధికార కాంగ్రెస్ ప్రతిఫలం అనుభవించి తీరతుందని హెచ్చరించారు.

అనంతరం ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ రాజ్‌నారాయణ్ ప్రసంగిస్తూ భరణ్ సింగ్‌ను ముఖ్యమంత్రిగా నియమించక పూర్వం ఉత్తరప్రదేశ్ గవర్నర్ పంపిన నివేదికను కూడా సభ యెదుట పుంచాలని లభ్యర్థించారు.

శ్రీ రాజ్‌నారాయణ్ అభ్యర్థనను శ్రీయుతులు పీతాంబర్‌దాస్ (జనసంఘ్) టి. ఎస్. సింగ్ (ప్రతిపక్ష కాంగ్రెస్) లోక్ నాథ్‌మిశ్రా (స్వతంత్ర) ప్రభృతులు బలపరిచారు.

బీహార్ గవర్నర్ నివేదికలను డిప్యూటీ హోం మంత్రి శ్రీ కె. ఎస్. రామస్వామి [illegible] ప్రభుత్వం రాజీనామా తర్వాతమూలువిస్థితో భరణ్ సింగ్ ప్రభుత్వ నియామకం జరిగిన దృష్ట్యా ఉత్తరప్రదేశ్ గవర్నర్ నివేదికను ప్రభుత్వం బహిర్గతం చేయవలసిన అవసరం లేదని చెప్పారు.

బీహార్ విషయంలో గవర్నర్ నివేదికలు ఆధారంగా రాష్ట్రపతి పాలన రద్దు చేసిన దృష్ట్యా ఇది సరవారికి లభ్యత కలించి పుండవచ్చునని డిప్యూటీ హోం మంత్రి చెప్పారు

ఈ నెల 14 న రాష్ట్రపతి శ్రీ వి. గిరి పంపిన ఖిశేధిరరా నివేదిక [illegible] సభ్యులు శ్రీ నిత్యానందకనుంగో. అసెంబ్లీలో మెజారిటీ సభ్యుల మద్దతు కలదని నిరూపితమైన దృష్ట్యా అధికార కాంగ్రెస్ నాయకుడు శ్రీ దరోగా ప్రసాద్‌రాయిని ముఖ్యమంత్రిగా నియమించాలని నిర్ణయించినట్లు తెలియజేశారు.

బీహార్ గవర్నర్ తమ రెండవ నివేదికలో శ్రీ దరోగారాయిని దాదాపు 171 మంది సభ్యులు సమర్థిస్తున్నారని, ప్రత్యేకించి కమ్యూనిస్టు పార్టీ, పి. ఎస్. పి. అఖిలభారత జార్‌ఖండ్ పార్టీల అభిప్రాయాలు విశ్వసనీయమని తాను భావించానని వివరించారు. తాను నివేదిక పంపిన రోజున శ్రీ హరిహర్ సింగ్ తమను కలుసుకొని కాంగ్రెస్‌ను మినహాయించి తనను సమర్థిస్తున్న 22 మంది ఇతర సభ్యుల జాబితాను సమర్పించారని, అయితే, తనిఖీ చేయగా వారిలో 14 మంది శ్రీ దరోగా రాయిని బలపరుస్తామని కూడా వాగ్దానం చేసినట్లు తేలిందని. శ్రీ సింగ్‌కు వాగ్దానం చేసిన తర్వాత రోజున ఈ పోయి నిల్చారని శ్రీ బీహార్ గవర్నర్ వివరించారు.

ఈ రెండవ నివేదికను హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ లోకసభ ఎదుట పుంచారు.

లోకసభలో చర్చ

పంచాయతీలు ఏర్పాటులో దీ హోర్, ఉత్తర ప్రదేశ్ గవర్నర్ల పాత్రపై లోకసభలో జనసంఘ్ సభ్యుడు శ్రీ ఎస్. ఎస్. కొఠారి చర్చను ప్రారంభిస్తూ తన అనుకూల ప్రభుత్వాలను స్థాపించాలనే సంకల్పంతో కేంద్రంలోని అధికార పార్టీ రాష్ట్ర గవర్నర్లను "కీలుబొమ్మలు"గా చేసివేసినదని విమర్శించారు. బీహార్ గవర్నర్ చర్య పక్షపాతమైనది కావని, శ్రీ దరోగారాయి పెజారిటీ నిరూపించి తన నిర్ణయాన్ని మీరు రోజులలో మార్చుకొన్నారని శ్రీ కొఠారి ఆక్షేపించారు.

ఉత్తరప్రదేశ్, బీహార్ సంఘటనలు ఎకస్వరం సంబంధం కలదని, ఇటువంటి గవర్నర్లు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించినందున వారిని తొలగించాలని శ్రీ కొఠారి సూచించారు

అసెంబ్లీలో చర్చ

(1 వ పేజీ తరువాయి)

డిప్యూటీ కమిషనర్ (శాంతి భద్రతలు) అనగరక వైఖరిని తీవ్రంగా నిరసించారు.

మున్సిపల్ కార్పొరేషన్ ఆమోదించిన తీర్మానం మేరకు శంకుస్థాపన చేసినప్పుడు నగర ప్రథమపౌరుడైన మేయర్‌ను పోలీసులు అవమానించారని ఆయన ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వంచే ప్రాథమిక [illegible]

కార్పొరేషన్ తీర్మానాన్ని వ్యతిరేకించడం ద్వారా, ప్రభుత్వం, ప్రజల ప్రాథమిక హక్కులను అణచివేస్తున్నదని, తెలంగాణా ప్రజల అభీష్టాలను భంగం కలిగిస్తున్నదని శ్రీ రామచంద్రారెడ్డి విమర్శించారు.

శ్రీ కొండా లక్ష్మణ్ ప్రసంగిస్తూ, స్మారక చిహ్నాన్ని పోలీసులు కొలగించడంలో ప్రజలు కోపోద్రిక్తులై ఆందోళన వ్యాప్తిచేశారని, ఇట్టి పరిస్థితికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని పేర్కొన్నారు.

శ్రీ వి. బి. రాజు మాట్లాడుతూ ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తున్నదని. అద్వ భద్రతను చంపివేసినప్పటికి మానవత్వ వైఖరి నవలంబించి నాయుడుగారి చూపాలని చెప్పారు.

తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్ సభ్యుడు శ్రీ పి. నరసింగరావు ప్రసంగిస్తూ, ఇట్టి దారుణ, అనాగరిక చర్యలకు పాల్పడిన ప్రభుత్వం పరోక్ష ఓటింగు కూడా కోరకపోవడానికి అర్హత లేదని, ప్రభుత్వం రాజీనామా ఇవ్వని ఎడలో ఇప్పుడే, ఈ క్షణమే రాష్ట్రాన్ని విసర్జించాలని చెప్పారు.

శ్రీమతి ఈశ్వరీబాయి మాట్లాడుతూ, తెలంగాణా ప్రాంత ప్రజల ఆశయాలను గౌరవించడంలో ప్రభుత్వం విఫలమైనందున ఆంధ్ర, తెలంగాణా మధ్య విద్వేషం పెచ్చు పెరుగుతున్నదన్నారు.

శ్రీయులు డి లక్ష్మారెడ్డి, ఎస్. నిజలింగప్ప దేని ప్రభృతులు తమ ప్రసంగంలో వరంగల్‌లో విన్నటి సంఘటనలను ప్రస్తావిస్తూ విద్యార్థులు, అమాయక ప్రజలపై పోలీసులు దౌర్జన్యం జరిపారని ఆరోపించారు.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు ప్రసంగిస్తూ రాష్ట్ర విభజనకు దారితీసే పరిస్థితులన్నా తీవ్రమైన పరిస్థితి ఇంకేమివున్నదని ప్రశ్నించారు.

తెలంగాణా ప్రాంతం నుంచి ఆంధ్రులు వలసోపమం విన్నటించుని ప్రారంభమైన దని ఆయన చెప్పారు.

శ్రీ కె. నాగన్న

తెలంగాణా ఫ్రంట్ నుంచి వైదొలగినట్టు స్పీకర్‌కు లేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 24— తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్‌లో చేరిన డాక్టర్ కే. నాగన్న, తాను 'ముఖ్యమంత్రి పదవి' పై పుకార్లు కూర్చొనడానికి తెలియచేశారని స్పీకర్ శ్రీ బి. శి. రెడ్డికి వెల్లడించారు.

ఈ పూర్వంలో తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్ సభ్యుల సంఖ్య 31 అయింది.

తమ వాట్లపై నిర్దిష్టమైన ఆలోచనలు చేయవలసింగా శ్రీ కరుణానిధి శ్రీ కొటు గమ్మలు [illegible]

బెంగాల్ ఐక్యసంఘటన

సంయుక్త ప్రకటనపై విభేదాలు

కలకత్తా, ఫిబ్రవరి 23— ఐక్యసంఘటనను విచ్ఛిన్నం చేయబోవనే సంయుక్త ప్రకటనపై సంతకాలు చేయడానికి ఐక్య సంఘటనలోని పార్టీల మధ్య అంగీకారం కుదరలేదు.

ఐక్యసంఘటనలోని పార్టీల ప్రతినిధులు తిరిగి వచ్చే నెల నాల్గవ తేదీన సమావేశం కావాలని నిశ్చయించారు.

సంయుక్త ప్రకటన ప్రతిపాదనను బంగ్లా కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీ, ఫార్వర్డ్‌బ్లాక్ వ్యతిరేకించడం జరిగింది.

బెంగాల్ ఐక్యసంఘటన సమావేశం

బంగ్లా కాంగ్రెసు ప్రతినిధుల హాజరు

కలకత్తా, ఫిబ్రవరి 23— ఐక్యసంఘటన బెంగాల్ ఐక్యసంఘటన సమావేశం నేడు జరిగింది. ఈ సమావేశం చాల క్లిష్టమైనదిగా పరిగణిస్తున్నారు.

బంగ్లా కాంగ్రెసు ప్రతినిధులు కూడా నేటి సమావేశానికి హాజరయ్యారు.

ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ అసెంబ్లీ నుంచి సరాసరి సమావేశానికి వచ్చారు.

సమావేశ స్థలానికి చెలుపల జరసందోహం చేరి వున్నారు.

బెంగాల్‌లో పోలీసు కాల్పులు

కలకత్తా, ఫిబ్రవరి 23— రవాణా కార్మికులు, విద్యార్థుల మధ్య సంఘర్షణ సందర్భంలో ఉత్తర బెంగాల్‌లోని మాల్దా పట్టణంలో నేడు పోలీసులు కాల్పులు జరిపారు.

కాల్పులకు ముందు బాష్పవాయు ప్రయోగం కూడా జరిగింది.

"సామాన్యుని జీవితంపై మరొక తీవ్రాఘాతం"

రైల్వే బడ్జెట్టుపై ప్రధాని అనుచరులతో సహా పెక్కు వాణిజ్య సంస్థల తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—

ప్రభుత్వం నుంచి సహాయాన్ని కోరుతున్న సామాన్య మానవునికి రైల్వే బడ్జెట్టు తీవ్రాఘాతమని, ఇది సోషలిస్టు సిద్ధాంతానికి అనుగుణంగాలేదని ప్రధానిని గట్టిగా సమర్థించే పార్లమెంటుసభ్యుడు శ్రీ కె. ఆర్. గణేష్ రైల్వే బడ్జెట్‌ను విమర్శిస్తూ అన్నారు. పెక్కు వాణిజ్య మండలులు కూడా రైల్వే బడ్జెట్టును తీవ్రంగా విమర్శించాయి.

ప్రయాణీకుల చార్జీలు, రవాణా చార్జీలు హెచ్చింపడంలో న్యాయం లేదని, అలాంటి వల్ల ఆ ప్రతిపాదనలు పదిలిపెట్టాలని రైల్వే మంత్రికి దక్షిణ గుజరాత్ వాణిజ్య, పరిశ్రమల మండలి అధ్యక్షుడు శ్రీ ప్రమోద్ హెచ్ విజ్ఞప్తి చేశారు.

గుడ్స్ చార్జీలు, పార్సెల్ రేట్లు హెచ్చింపు నామమాత్రంగా జరిగినట్టు చెప్పడానికి వీలులేదని ఆయన అన్నారు.

శ్రీ పార్కు ఆందోళన

మహారాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ ఎమ్. ఎస్. పార్కు రవాణా రేట్లు, ముఖ్యంగా దూరం వెళ్ళే పెద్ద వస్తువులపై రవాణా రేట్లు పెంచడం పట్ల ఆందోళన వ్యక్తపరచారు.

పరిశ్రమకు ఇది అదనపు భారం కాగలదని ఆయన అన్నారు.

శ్రీ బి. ఎస్. కొఠారి వ్యాఖ్య

అత్యవసర వస్తువుల రవాణా రేట్లు కూడా రెండు నుంచి ఏడు శాతం పెంచడం పిల్లి ధరల పెరుగుదలకు దోహదమిస్తుందని, ఇది ప్రస్తుత ఆర్థిక వ్యవస్థతో అంత మంచి చర్యకాదని మర్చంట్స్ చాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షుడు శ్రీ బి ఎస్. కొఠారి కలకత్తాలో చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబర్బన్ రైలు ప్రయాణీకుల చార్జీల హెచ్చింపువల్ల మధ్యతరగతి ప్రజలు దెబ్బతినగలరని ఆయన చెప్పారు.

ధరల పెరుగుదలకు అవకాశం

సర్వీసులోని నిర్వహణలోను తగిన అభివృద్ధి కనబరచకుండా రవాణారేట్లు, ప్రయాణీకుల చార్జీలు పెంచడంద్వారా ధరల పెరుగుదలకు అవకాశమిస్తున్నారని ఆంధ్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ రసిక్‌లాల్ ఎన్. మెహతా అన్నారు.

పరిశ్రమలకు 61నుంచి 30కి తగ్గించడం పరిశ్రమలపై అధిక భారం దారితీయగలదని ఆయన చెప్పారు.

ధరల పెరుగుదలను అరికట్టవలసిన అవసరం [illegible] ఇప్పటికే ఇప్పుడు కూడా ప్రయాణీకుల చార్జీలు, రవాణారేట్లు పెంచడం సరికాదని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ఎం. కె. మెహతా అన్నారు.

మరి వస్తువుల ధరలను అదుపులో వుంచడం అనేది కష్టంగా వున్న ఈ సమయంలో ప్రయాణీకుల చార్జీలు, రవాణా రేట్లు హెచ్చింపడం ధరల ఎస్కలేషిని మరింత అధ్వాన్నం చేయగలదని దక్షిణ భారత వాణిజ్య మండలి నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నది.

టిక్కెట్టు లేని ప్రయాణికుల సంఖ్య 68 శాతం తగ్గుదల

రైల్వే మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—గత సంవత్సరం జూన్ నుంచి హెచ్చు పెట్టిన ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా టిక్కెట్టు లేని ప్రయాణాలను అరికట్టడానికి గట్టి చర్యలు తైకొన్నారని రైల్వే శాఖ మంత్రి శ్రీ ఎస్.కె.పాటిల్ చెప్పారు.

గత ఏడాది జూన్, నవంబరు మధ్య కాలంలో టిక్కెట్టులేని ప్రయాణీకుల సంఖ్య 68 శాతం తగ్గిపోయిందని, ఫ్లైయింగ్ స్క్వాడ్ టిక్కెట్ల ఆదాయం ఏడు శాతం పెరిగిందని శ్రీ పాటిల్ చెప్పారు.

టిక్కెట్టులేని ప్రయాణానికి వ్యతిరేకంగా ప్రారంభించిన ఉద్యమం రైల్వేలో ప్రవేశించిన ప్రయాణాలను అరికట్టడానికి దోహదించిందని ఆయన పేర్కొంటూ

కేంద్ర ప్రభుత్వానికి బి. కె. డి. మద్దతు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— కేంద్రంలో ప్రధాని ఇందిరా గాంధి ప్రభుత్వాన్ని బలపర్చాలని భారతీయ క్రాంతికారీ దళ్ నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

బి కె డి పార్లమెంటు సభ్యులు ప్రధానినిసమర్థించడానికి సమావేశపు పక్షపాతి పరిచారు

శ్రీ చరణ్‌సింగ్ అధ్యక్షతన నేడు బి. కె. డి. ఎంపీల సమావేశం జరిగింది.

మిడ్నపూర్ ఉపఎన్నిక

కమ్యూనిస్టు అభ్యర్థి విజయం

మిడ్నపూర్, ఫిబ్రవరి 23— మాజీ ఇరిగేషన్‌మంత్రి, జనసంఘం అభ్యర్థి (శ్రీ జీవ్వనాథముఖర్జీ (కమ్యూనిస్టు) మిడ్నపూర్ ఎమ్మెల్యే స్థానం ఎంపికైనట్టు నేడు గెలుపొందినట్టు ప్రకటించారు.

శ్రీ ఎమ్మెల్యే 82, 172 ఓట్లుపొంది, అధికార ఎక్స్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎస్ దాస్ 80,314 ఓట్లు పొందారు.

ఎలక్షన్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎస్ బంద్రిపెల్లిగోస్ 1610 ఓట్లు పొందారు. ఆయన డిపాజిట్ కోల్పోయారు.

కమ్యూనిస్టు పార్టీ [illegible] శ్రీ కామ్రేడ్ బంబోపాధ్యాయ రాజీనామా [illegible] మిడ్నపూర్ ఉపఎన్నిక [illegible]

బిర్లా ఎరువుల ఫ్యాక్టరీ లైసెన్సు రద్దు

రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలో అధికార కాంగ్రెస్ సభ్యుడు అరోరా విజ్ఞప్తి

పబ్లిక్ రంగం ఎరువుల సంస్థలను పెంచాలని సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—

గోవాలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు బిర్లాలకు మంజూరు చేసిన లైసెన్సును రద్దు చేయవలసిందిగా రాజ్యసభ అధికార కాంగ్రెస్ సభ్యులు శ్రీ అర్జున్ అరోరా నేడు ప్రభుత్వాన్ని కోరారు.

పరోక్ష ఫ్యాక్టరీ స్థాపనకు టాటాలకు లైసెన్సు మంజూరు చేయవలసిందని కూడా శ్రీ అరోరా విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చను ప్రారంభిస్తూ, బిర్లాలకు లైసెన్సు మంజూరు చేయడం పారిశ్రామిక విధానంపై తీర్మానానికి వ్యతిరేకమని ఆయన అన్నారు

ఉపయోగకరమైన పాత్రపై ఎలాంటి లైసెన్సులు ఇవ్వకుండా జరిగిన చర్చను ప్రస్తావిస్తూ శ్రీ చవాన్ పై రెండు రాష్ట్రాలలో ఎరువుల స్థాపన విషయంలో ప్రభుత్వం పక్షపాతం చూపిందని ఆయన అన్నారు.

ఎరువుల ఉత్పత్తికి, గ్రామీణ విద్యుదీకరణకు అధిక ప్రాధాన్యమివ్వాలని, ఇంకెంత మాత్రం ఆలస్యంలేకుండా తృతీయ పంచవర్షప్రణాళిక నియామకం జరగాలని ఆయన అభ్యర్థించారు.

రాష్ట్రపతి ప్రసంగంపై అభినందన తీర్మానాన్ని బలపరిచిన శ్రీమతి లలితా రాజగోపాల్ ప్రసంగిస్తూ భూసంస్కరణలను ఎట్టి నిబంధనలు లేకుండా అమలు పరచాలని కోరారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్. ఎస్. మిశ్రా ప్రసంగిస్తూ లౌకిక రంగంలో విలువ నష్టాలు సంభవించాయని, జాతీయ స్వయంసమృద్ధి లక్ష్యానికి సన్నిహిత సంబంధం గల ఎరువుల రేటు తగ్గిపోయిందని, దీనిని గురించి ప్రభుత్వం మిన్నకున్నదని విమర్శించారు.

మూడురోజులవాటు సాగే ఈ చర్చలో మొదటి రోజున 166 వక్తలు తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు.

లోకసభలో చర్చ

ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో కొత్త మంత్రివర్గాలు అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రాల గవర్నర్లు తైకొన్న వైఖరిపై రాజ్యాంగబద్ధమైనవని నేడు లోకసభలో హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ గట్టిగా సమర్థించారు.

ఇటువంటి గవర్నర్ల పాత్రపై ఎలాంటి రెండవ గంటసేపు జరిగిన చర్చను ప్రస్తావిస్తూ శ్రీ చవాన్ పై రెండు రాష్ట్రాలలో ప్రభుత్వం స్థాపన విషయంలో [illegible]

టిక్కెట్టు లేని ప్రయాణికుల సంఖ్య 68 శాతం తగ్గుదల

రైల్వే మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—గత సంవత్సరం జూన్ నుంచి హెచ్చు పెట్టిన ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా టిక్కెట్టు లేని ప్రయాణాలను అరికట్టడానికి గట్టి చర్యలు తైకొన్నారని రైల్వే శాఖ మంత్రి శ్రీ ఎస్.కె.పాటిల్ నేడు చెప్పారు.

గత ఏడాది జూన్, నవంబరు మధ్య కాలంలో టిక్కెట్టులేని ప్రయాణీకుల సంఖ్య 68 శాతం తగ్గిపోయిందని, ఫ్లైయింగ్ స్క్వాడ్ టిక్కెట్ల ఆదాయం ఏడు శాతం పెరిగిందని శ్రీ పాటిల్ చెప్పారు.

టిక్కెట్టులేని ప్రయాణానికి వ్యతిరేకంగా ప్రారంభించిన ఉద్యమం రైల్వేలో ప్రవేశించిన ప్రయాణాలను అరికట్టడానికి దోహదించిందని ఆయన పేర్కొంటూ

మిడ్నపూర్ ఉపఎన్నిక

కమ్యూనిస్టు అభ్యర్థి విజయం

మిడ్నపూర్, ఫిబ్రవరి 23— మాజీ ఇరిగేషన్‌మంత్రి, జనసంఘం అభ్యర్థి (శ్రీ జీవ్వనాథముఖర్జీ (కమ్యూనిస్టు) మిడ్నపూర్ ఎమ్మెల్యే స్థానం ఎంపికైనట్టు నేడు గెలుపొందినట్టు ప్రకటించారు.

శ్రీ ఎమ్మెల్యే 82, 172 ఓట్లుపొంది, అధికార ఎక్స్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎస్ దాస్ 80,314 ఓట్లు పొందారు.

ఎలక్షన్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎస్ బంద్రిపెల్లిగోస్ 1610 ఓట్లు పొందారు. ఆయన డిపాజిట్ కోల్పోయారు.

కమ్యూనిస్టు పార్టీ [illegible] శ్రీ కామ్రేడ్ బంబోపాధ్యాయ రాజీనామా [illegible] మిడ్నపూర్ ఉపఎన్నిక [illegible]

ప్రత్యర్థి వర్గాల సంఘర్షణలో ఒకని సజీవ దహనం

సెంట్రల్ బొంబాయిలో దుర్ఘటన

బొంబాయి, ఫిబ్రవరి 23— సెంట్రల్ బొంబాయిలోని చించ్‌పోక్లి సమీపాన నేటి రాత్రి ప్రత్యర్థి వర్గాల మధ్య కొట్లాటలో ఒక వ్యక్తిని సజీవదహనం చేశారు.

కర్రలు, కర్రలు విచ్చలవిడిగా ఉపయోగపడిన ఈ సంఘర్షణలో దాదాపు పదిమంది గాయపడినారు.

సజీవదహనం చేయబడిన వ్యక్తి పేరు లభించాల్సి అని పోలీసులు తెలిపారు.

కేంద్ర మంత్రులు టెలిఫోన్ బిల్లు

రాష్ట్రపతి ఎన్నిక వివాదం కేసులో సమర్పణ

వరంగల్లు కాలేజీలలో తీవ్రంగా సీట్ల కొరత

మరి రెండు కళాశాలల స్థాపనకై విద్యార్థుల, తల్లిదండ్రుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) వరంగల్లు, ఫిబ్రవరి 24 —

స్థానిక కళాశాలలలో సీట్ల కొరత తీవ్రంగా ఏర్పడగలదని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కనీసం మరి రెండు కాలేజీల స్థాపన అవసరమని వీరు భావిస్తున్నారు.

వరంగల్లు జిల్లాలో మొత్తం 60 ఉన్నత పాఠశాలలు వున్నాయి. ఒక్క నగరంలోనే మూడు 20 పాఠశాలలు వున్నాయి.

ఈ సంవత్సరం తెలంగాణా ఉద్యమం కారణంగా హెచ్. ఎల్.సి, హెచ్ ఎస్.సి. మల్టీ పర్పస్ పరీక్షలు మొన్ననేజరిగి వాటిలో 90 శాతంమంది ఉత్తీర్ణులయారు.

కాని, వారికి ఉన్నతవిద్యాభ్యాసానికి బాలికలకు ఒక కళాశాల, బాలురకు ఒక కళాశాల. వరంగల్లు ప్రాంతంలో ఒక ప్రయివేటు కళాశాల మాత్రమే వున్నాయి.

ప్రయివేటు కళాశాలలో ముందుగానే చందా లిచ్చినవారికి పాలకవర్గం సీట్లను రిజర్వు చేసినందువల్ల అక్కడ వున్న సీట్లు అన్నీ ఫిల్లీ అయినట్టు తెలుస్తున్నది.

వరంగల్లు ఆర్ట్స్, సైన్సు కళాశాలలో పి. యు. సి. క్లాసు మూడు విభాగాలు కలసి నాలుగు వందల స్థానాలే వున్నాయి.

ఈ నాలుగు వందల సీట్లకు 2,750 మంది విద్యార్థులు దరఖాస్తులు పెట్టుకున్నారు.

వీరిలో చివర దరఖాస్తుదారునికి 64 శాతం అర్హత్సలోను, 65 శాతం సైన్సు గ్రూప్‌లోను మార్కులు వచ్చినవారికే ప్రవేశార్హత లభించనున్నట్టు తెలుస్తున్నది.

వందలాది విద్యార్థులు ఇటు ఉపాధి దొరకక, అటు ఉన్నతి విద్యాభ్యాసానికి సీటు దొరకక చాల ఇబ్బందిపడవలసి వస్తుందని వాపోతున్నారు.

ప్రభుత్వం వెంటనే మరి రెండు కళాశాలలను వరంగల్లులో తెరవవలెనని ప్రజలు కోరుతున్నారు.

ఒకవేళ ప్రభుత్వం తెరువలేక పోయిన పక్షంలో నగరంలోని ఉదారులైనవారిని ప్రోత్సహించి కళాశాలలను ఏర్పాటుచేయడంలో వారికి ప్రభుత్వం తోడ్పడవలెనని వీరు కోరుతున్నారు.

లేకుంటే విద్యార్థి లోకంలో అలజడి చెలరేగే ప్రమాదం లేకపోలేదని చెప్పుకొంటున్నారు.

నిడుబ్రోలులో పండితునికి గజారోహణ

శ్రీ కొత్త సత్యనారాయణచౌదరికి వీడ్కోలు సన్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 24—పండిత కొత్త సత్యనారాయణచౌదరి నిడుబ్రోలు పి. బి. ఎన్. కళాశాల ఆంధ్రోపన్యాసకులుగా ఉద్యోగవిరమణచేసిన సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలవారు మొన్న సాయంత్రం అక్కడి గజారోహణమహోత్సవంతో ఆయనను ఘనంగా సన్మానించారు.

ఉన్నత పాఠశాల ఆంధ్ర పండితులు శ్రీ బొడ్డులూరి నారాయణరావు స్వాగతం ఎలికారు.

జిల్లా పరిషత్తు హయ్యర్ సెకండరీ స్కూల్‌లో జరిగిన ఈ పుష్పాంజలి మహాసభకు "కళాప్రపూర్ణ" శ్రీ తుమ్మల సీతారామమూర్తి అధ్యక్షత వహించారు.

మహాసభకు ముందు శ్రీ రావూరి నాగేశ్వరరావు సోదరుల బృందం నాదస్వరంతో గజారోహణ మహోత్సవం జరిగినది.

శ్రీ కె. బాబయ్య స్వాగత పత్రాన్ని సమర్పించారు.

శ్రీ సత్యనారాయణ చౌదరికి అభ్యుదయ సంఘం తరఫున శ్రీ చిగురుపాటి అమరయ్య సన్మాన పత్రాన్ని అందజేశారు.

ఉపాధ్యాయ విద్యార్థి సంఘాల తరఫున శ్రీ జి. కృష్ణారావు, శ్రీ జి అప్పారావు శ్రీ చౌదరిని సన్మానించారు సందేశాలను శ్రీ కె. వి. రమణ చదివారు.

గుంటూరు సాహితీ సదస్సు అధ్యక్షులు డాక్టరు కె. సదాశివరావు ప్రసంగిస్తూ "వీరి రచనలలో హృదయానికి హత్తుకొనిపోయే కొత్తదనం కనిపిస్తుంది. తెలుగు సాహిత్యంలో విమర్శన చాలా తక్కువ. ఉత్తమ కావ్య సృష్టితోపాటు సునిశిత విమర్శన కావించిన కళాధారులు, ధైర్య స్థయిర్యాలు గల ఉపన్యాసకులు, అవిరళమైన సాహితీసేవ చేసి, ఒక విశిష్ట స్థానాన్ని చేకూర్చుకొన్న శ్రీ సత్యనారాయణ చౌదరి ప్రదర్శిస్తున్న గురుభక్తిని వారి శిష్యులు అనుసరించాలి" అని అన్నారు.

సభలో సర్వశ్రీ నన్నపనేని శ్రీనివాసరావు డాక్టర్ పి చంద్రమౌళి, జంపాల నృసింహం తాళ్ళూరి సత్యనారాయణ, కొండవీటి వేంకట కవి ఎభృతులు శ్రీ సత్యనారాయణ సాహితీ సేవలను ప్రస్తుతించారు.

తమకు జరిగిన సన్మానానికి శ్రీ కొత్త సత్యనారాయణ చౌదరి ప్రత్యుత్తరమిస్తూ, "ఈనాడు శిష్యుల విద్యాన్ని తప్ప చిత్తాన్ని ప్రోంచే గురువులు చాల తక్కువ. విద్యే ప్రధానంకాదు. సత్ప్రవర్తన, సౌజన్యంతోనే రాణిస్తారు. "అని వ్యాఖ్యానించారు.

వచ్చేమార్చి 3వ తేదీన "కార్మికుల దినం"

రాష్ట్ర గ్రామ సేవకుల సంఘం నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 24— తమ ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ గ్రామ సేవకులు, వచ్చేమార్చి మూడవ తేదీనకార్మికుల దినం జరుపుతామని, ఆరోజున నల్లబ్యాడ్జీలు ధరించి, ప్రదర్శనలు జరుపుతారు.

తమ సమస్యలవల్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి, సంఘం అధ్యక్షుడు శ్రీ టి. ఎల్. బాబూరావు, ప్రధానకార్యదర్శి శ్రీ ఎం లనంతరాములు తమ తీవ్ర నిరసన తెలియజేశారు.

లారీక్రింద పడి వ్యక్తి మరణం

భద్రాచలం, ఫిబ్రవరి 24 — గోదావరి బ్రిడ్జిపై వెళుతుండగా, ఒక వ్యక్తి మొన్న లారీక్రింద పడి అక్కడికక్కడే ప్రాణం విడిచాడు.

వరంగల్‌లో లాఠీచార్జి

విద్యార్థి ప్రదర్శకులపై పోలీసుల చర్య

వరంగల్లు ఫిబ్రవరి 24— నిషేధాజ్ఞలను లెక్కచేయక ఊరేగింపులు జరుపుతున్న విద్యార్థులపై హనుమకొండలో మూడు చోట్ల పోలీసులు లాఠీచార్జీ చేశారు.

విద్యార్థులలో కొందరు రాళ్ళు విసరగా ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ గాయపడడం జరిగింది.

గత సంవత్సరం తెలంగాణా ఆందోళన సందర్భంగా ప్రాణాలను కోల్పోయినవారి స్మృతికి గౌరవసూచకంగా హైస్కూల్స్, కాలేజీల విద్యార్థులు సిన్న తరగతులకు గైర్ హాజరయారు.

హుజూరాబాద్‌లో ట్యూబెక్టమీ శిబిరం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరాబాద్, ఫిబ్రవరి 24— కరీంనగరం జిల్లా హుజూరాబాద్‌లో ఆరవ తేదీన నుంచి ట్యూబెక్టమీ శిబిరాన్ని ఏర్పాటుచేసి, 21వ తేదీ వరకు 119 మంది స్త్రీలకు ట్యూబెక్టమీ ఆపరేషన్లు చేశారు.

వీరికి భోజన సౌకర్యాలను రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేశారు.

ఈ శిబిరం వచ్చే నెల ఆరవ తేదీ వరకు కొనసాగ గలదని అధికారులు తెలియచేశారు.

బేతంపూడిలో 46 గృహాలు

పరశురామ ప్రీతి

భద్రాచలం, ఫిబ్రవరి 24— భద్రాచలం జిల్లా సిద్ధిమళ్ళ పంచాయతీ సమితికి చెందిన బేతంపూడి గ్రామంలో 46 ఇళ్ళు 15 వ తేదీన అగ్నిప్రమాదానికి గురియైనాయి.

నరసరావుపేట మునిసిపాలిటీకి ఇవ్వవలసిన గ్రాంట్లు

—విడుదలకై మంత్రికి విజ్ఞాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నరసరావుపేట, ఫిబ్రవరి 24—

ప్రభుత్వంనుంచి రావలసిన ఎనిమిది లక్షల రూపాయల గ్రాంట్లను వెంటనే విడుదల చేయించి పురపాలక సంఘం చేపట్టిన పథకాల అమలుకు దోహదించ వలసిందిగా మొన్న ఇక్కడ రాష్ట్ర మంత్రి శ్రీ నలమోతు చెంచురామానాయుడుకు విజ్ఞప్తి చేశారు.

మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి శ్రీ చెంచురామానాయుడు ఇక్కడికి వచ్చిన సందర్భంగా పురపాలక సంఘం కార్యదర్శి, ప్రత్యేకాధికారి శ్రీ ఇ. రామచంద్ర, శాసన మండలి సభ్యులు శ్రీ కాసు వెంకటరెడ్డి, శ్రీ టి. రామకోటయ్య పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. విశ్వనాథం తదితర పెద్దలు స్వాగత మిచ్చారు.

మంత్రి ఇక్కడకు ఏడు మైళ్ళ దూరాన వున్న పర్మినెంట్ వాటర్ సప్లయి స్కీము కింద నిర్మిస్తున్న "రిజర్వాయరు" నిర్మాణపు పనిని తిలకించారు. సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ వి. ప్రేమానంద్, అసిస్టెంటుఇంజనీరు శ్రీ వి. వెంకటప్పయ్య, ఇతర అధికారులు నరసరావుపేట ఎట్టణ శాశ్వత నీటి సరఫరా పథకం వివరాలను తెలిపి, అనతికాలంలోనే పని పూర్తిచేసి వచ్చే అక్టోబరు ఒకటవ తేదీ నాటికి నీటి సరఫరా ఏర్పాట్లు పూర్తి చేయగలమని చెప్పారు.

పురపాలక సంఘం ప్రత్యేకాధికారి మంత్రికి మునిసిపాలిటీ ఆర్థిక పరిస్థితిని వివరించి, ఆదాయాన్ని అభివృద్ధి చేసికోవడానికి షాపు రూమ్‌ల నిర్మాణానికై అరలక్ష రోడ్డు ప్రక్కల ఆక్రమణలను తొలగించి బంకులను ఏర్పాటు చేసి చిన్న వ్యాపారస్థులకు, క్షౌరశాలలు, షాపింగ్ షాపులవారికి, ఇతర వృత్తివారులకు అద్దెలకు ఇవ్వడానికై అరలక్ష రూపాయలను మంజూరు చేయవలెనని కోరారు.

తెలియజేశారు.

ఆర్.టి.సి. కార్యాలయం ఆవరణంలో జరిగిన సభలో శ్రీ భగవాన్‌దాసు 1,042 మందికి 1,120 ఎకరాల ఇంజరు భూములకు పట్టాలు బహూకరించే కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు.

సభలో ఆంధ్రప్రదేశ్ భూమి తనఖా బ్యాంకి అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు శ్రీ కాసు వెంకటరెడ్డి ప్రసంగిస్తూ వంపకం జరిపి పట్టాలు ఇచ్చిన భూములను అభివృద్ధి చేసికోడానికి తమ బ్యాంకి ఋణాలను ఇవ్వడానికి నిశ్చయించిన దన్నారు.

ఆకాశవాణి

గురువారం, ఫిబ్రవరి 26

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-00 వందేమాతరం, ప్రసార విశేషాలు, 6-10 భక్తిరంజని, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సూక్తి ముక్తావళి, 6-50 పొలం పనులు 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీతశిక్షణ, 8-15 ఆంగ్లంలో వార్తలు 8-30 నాదస్వరం, మ॥ 12 30 కార్మికుల కార్యక్రమం, 1-00జి.రామమూర్తి 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-50 తెలుగులో వార్తలు, 5-30నాదస్వరం 5-55స్థానికప్రకటనలు 6-00 ఆంగ్లంలో వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 బాలమిహిర్, 6-25 వ్యవసాయదారులకు 6-30 చిత్రతరంగిణి,7-00 తెలుగులోవార్తలు, 7-15 పంట సీమలు, 7-45 లలితసంగీతం, 8-25 గానసుధ 8-45 హిందీలో వార్తలు, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-30 అఖిల భారత కార్యక్రమం, 10-30 ఆంగ్లంలో వార్తలు 10-35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ -ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-25 వందేమాతరం, 6-30 భక్తిరంజని, 7-00 తెలుగులో వార్తలు, 7-10 సంగీతశిక్షణ, 7-45 కె ఆర్. ప్రేమ 8-00 హిందీలో వార్తలు, 8-10 ఆంగ్లంలో వార్తలు, 8-30 విజయవాడవలె మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 కె.ఆర్.ప్రేమ 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-40 చిత్రసీమ, 1-50 తెలుగులో వార్తలు, 5-55 ప్రసారవిశేషాలు, 6-00 ఆంగ్లంలోవార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు, 6-25 వ్యవసాయదారులకు 6-30 గ్రామలక్ష్మి, 7-00 తెలుగులో వార్తలు, 7-10పురాణకాలక్షేపం, 7-30 లలితసంగీతం 8-00 మీరు కోరినపాటలు 8-45 గేయాలు 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 గీత మాలిక 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-25వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్—బి

283 మీ (1060 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 ఆంగ్లములో వార్తలు, 6-45 సుగంధసంగీత్, 8-00 ప్రసంగం రా॥ 9-00 చిత్రపట్‌సే, 9-15 ఉర్దూలో వార్తలు, 9-30 ఉర్దూలో కార్యక్రమం, 10-30 జనగణమన ప్రసారసమాప్తి.

మద్రాసు—ఎ

416 7 మీ (7-20 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళధ్వని 6-30 నేటి కార్యక్రమ వివరణ, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సంగీతామృతం 8-40 గీతమంజరి 10-55ఆంగ్లంలోవార్తలు, 11-55 మానిల సెయిదిగళ్, 1-30 చిత్రగానం, 1-40 వాద్యగోష్ఠి, సా॥ 5-30 సంగీతపాఠము,6-00 విరామసంగీతం, 6-15 కార్యక్రమ వివరణ, 6-45 చిత్రగానం, 7-30 వ్యవసాయదారులకు, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 వాద్య సంగీతం 11-00 జనగణ మనప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211-3 మీ (1420 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-55 వందేమాతరం, మంగళధ్వని 7-00 తెలుగులోవార్తలు, మ॥ 1-30 ఆంగ్లంలోవార్తలు, 1-50 తెలుగులో వార్తలు సా॥ 6-00 ఆంగ్లంలో వార్తలు, 6-05 మద్రాసు ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 7-45 చిత్రగానం 9-00 ఆంగ్లంలో వార్తలు 9-15 స్పోర్ట్‌లిటి 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 వాతావరణ సూచన జనగణమన ప్రసారసమాప్తి.

హరికథ

శ్రీ మద్దులపల్లి సత్యనారాయణశాస్త్రి, శ్రీ శ్రీరంగం శ్రీనివాసరావు. శ్రీ రాచకొండ నరసింహమూర్తి, తదితరులు సభలో ఉపన్యసించారు.

తొలుత ప్రిన్సిపాల్ మహమ్మద్ హుసేన్ స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ కె. ప్రభాకర్ వార్షిక నివేదికను సమర్పించారు.

సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. యోగీశ్వర గౌడ్ చివరలో వందన సమర్పణం చేశారు.

హరిజన సంక్షేమం

కర్నూలు, ఫిబ్రవరి 24— కర్నూలు జిల్లాలో 1.96,294 మంది హరిజనులు 1,089 గ్రామాలలో వున్నారు.

ఈనెల 21 వ తేదీవరకు 383 మంది హరిజనులకు ఉచితంగా నివాస స్థలాలను ప్రభుత్వంవారు కేటాయించారు.

181 గ్రామాలలో గృహ వసతిని త్వరలోనే కల్పించగలరు.

త్యాగరాజ గానసభ

కర్నూలు, ఫిబ్రవరి 24—పట్టణంలోని సంగీతాభిమానులు మొన్న సమావేశమై "శ్రీ త్యాగబ్రహ్మ గానసభ"ను ఈ కింది కార్యవర్గంతో ఏర్పాటు చేశారు

డాక్టరు ఎస్. వినాకపాణి ప్రారంభోత్సవం చేశారు శ్రీల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె. హేమలత అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా శ్రీమతి జయలక్ష్మి సంతానం గాత్రకచేరి జరిగినది. శ్రీ మల్లి కార్జునశర్మ వయొలిన్, శ్రీ వి. గోపాలకృష్ణ మృదంగం వాయించారు.

నూతన కార్యవర్గం: అధ్యక్షులు శ్రీ కె. అనంతరాం సింగ్, ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్బరాయుడు, శ్రీ ఎం కె, ఎస్. రావు, కార్యదర్శులు శ్రీ వి. జి. రాజగోపాల్, శ్రీ సి. ఎబ్. సుందరం, శ్రీ విశ్వేశ్వరయ్య, కోశాధికారి శ్రీ శివసుందరం.

తెలుగు భాషా సమితి

కర్నూలు, ఫిబ్రవరి 24— ఇక్కడి ఉస్మానియా కళాశాల తెలుగు భాషా సమితి 18 వ ఆంధ్ర సంస్కృతి మహోత్సవాలు ఇటీవల మూడు రోజులపాటు జరిగాయి.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆంధ్రశాఖాధ్యక్షులు ఆచార్య జి. నారాయణస్వామిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వి. భీమేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు.

అమెరికన్ రూరల్ ఎలక్ట్రిసిటీ బోర్డు

సిరిసిల్లలో డైరెక్టర్ల నియామకం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేములవాడ, ఫిబ్రవరి 24— ఇటీవల సిరిసిల్ల తాలూకా అమెరికన్ రూరల్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ డైరెక్టర్లను ప్రభుత్వం నియమించినది. ఈ బోర్డుకు అధ్యక్షులుగా జిల్లా కలెక్టరు వ్యవహరిస్తారు.

సభ్యులుగా శ్రీయుతులు సిహెచ్. రాజేశ్వరరావు, జె. నరసింగరావు. సిహెచ్. భగవంతరావు, వైశ్య హనుమంతరావు, జి. భూపతి, ఎ. రాజిరెడ్డి వుంటారు.

వేములవాడ రవీంద్ర యువజన గ్రంథాలయం

వేములవాడ, ఫిబ్రవరి 24— ఇటీవల ఇక్కడి రవీంద్ర యువజన గ్రంథాలయం ఎన్నికలు ప్రగతి ట్యుటోరియల్ కాలేజీలో జరిగాయి. ఈ కింది వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అధ్యక్షులు శ్రీ జి వి ఆర్, సుధాకర్ రావు, కార్యదర్శి శ్రీ వర్షుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి శ్రీ ప్రతాప చంద్రమౌళి, కార్యవర్గం సభ్యులు. శ్రీయుతులు అప్పాల మనోహరం, పురాణం రామచంద్ర కె. విద్యాసాగర్‌రావు, కె. శంకర్, వి. శ్రీనివాసరావు, గోవర్ధన్ యాదవ్, జి ప్రకాశం, ఈశ్వరగారి నరహరిశర్మ,

రాజేంద్రనగర్ కాలేజీకి అప్లికేషనులు పంపే తేదీ పొడిగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 24— ఉస్మానియా యూనివర్సిటీ పి. యు. సి. విద్యార్థులు ఎరీక్ష ఫలితాలు అలస్యంగా ప్రకటించినందువలన బి ఎస్ సి (అగ్రికల్చర్) బి. వి ఎస్. సి కోర్సులను రాజేంద్రనగర్ వెటర్నరీ సైన్స్ కళాశాలలో చదువవలసిన విద్యార్థులు అప్లికేషనులు పంపే తేదీ మార్చి మూడవ తేదీ వరకు పొడిగించబడింది.

రాజమండ్రిలో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు

రెండు చోట్ల నిర్మాణానికై ప్రయాణీకుల సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఫిబ్రవరి 24— ఎట్టణ ప్రయాణీకుల సంఘం కార్యవర్గం సమావేశం మొన్న ప్రెసిడెంటు శ్రీ వాడ్రేవు బాపిరాజు అధ్యక్షతన జరిగినది.

హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్‌కు నగరంలోని ప్రతి ముఖ్య కూడలి నుంచి ప్రతి 15 నిమిషాలకు సిటీ బస్సులను వెయవలసినదిగా ఆర్. టి. ఏ., ఆర్, టి. ఓ., జిల్లా కలెక్టర్లను కోరుతూ వీరు తీర్మానించారు.

నగరంలోని ముఖ్యరహదారి ప్రదేశాలైన అన్నపూర్ణ పేట గేటు, బి. ఎల్ టి డి. గేటు వద్ద రైల్వే లెవెల్ క్రాసింగ్ గేటులు తరచుగా వేయబడి వచ్చేపోయే ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నందున ఆ రెండుప్రదేశాల వద్ద ఓవర్ బ్రిడ్జిలను నిర్మించవలసినదిగా రైల్వే అధికారులను వారు కోరారు.

రాజమండ్రి నుంచి బొమ్మూరు రాజోలు మీదుగా పండేపేట వెళ్ళే బస్సు రోజుకు కనీసం మూడుసార్లు అయినా ఇరువైపుల నడపవలెనని ఆర్ టి ఏ, ఆర్.టి.ఓ., జిల్లా కలెక్టరులకు వారు సూచించారు.

ఎయిడెడ్ స్కూళ్లలో టీచర్ల సమస్యలు

డి. ఇ. ఓ.కు విజయవాడ జాతీయోపాధ్యాయ సంఘం విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 24— మొన్న స్థానిక జాతీయోపాధ్యాయ సంఘం కార్యవర్గ సమావేశం ప్రెసిడెంట్ శ్రీ ఎం. సూర్యనారాయణమూర్తి అధ్యక్షతన గిల్డుహోమ్‌లో జరిగినది.

విజయవాడ మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్సు టీచర్లకు ప్రతినెల ఒకటవ తేదీకే జీతాలు అందేటట్టు చూడవలెనని, జీతాలతోపాటు స్కూల్ కంటింజెన్సీ బిల్లులనుకూడా హైస్కూలుకు ఇస్తున్నట్టుగా చూడవలెనని ప్రభుత్వంవారిని, మునిసిపల్ యాజమాన్యం వారిని కోరుతూ తీర్మానించారు.

ఎయిడెడ్ హైస్కూళ్ళకు, ఎలిమెంట్రీ స్కూల్సుకు కూడ ప్రతినెల నాలుగవ తేదీనే ఏల జీతాలు వచ్చేటట్టు చూడవలెనని ప్రభుత్వం వారిని, విద్యాశాఖాధికారులను, యాజమాన్యం వారిని కోరుతూకూడా వారు మరొక తీర్మానం చేశారు.

ఎయిడెడ్ స్కూల్సు అన్నింటిలోను టీచర్సు అందరకు సర్వీసు రిజిష్టర్లు, పి ఎఫ్ కంట్రిబ్యూషన్ సౌకర్యం పుండేటట్టు చూడవలసినదిగా డి. జి. ఓ. ను కోరుతూ వారు తీర్మానించారు

వేసవి శలవులకు ముందు టీచర్సును ఉద్యోగాలనుంచి తొలగించకుండ వివిధ యాజమాన్యాల వారికి సూచనలు ఇవ్వవలసినదిగా డి.ఇ ఓ.ను వారుకోరారు.

స్థానిక సంస్థలలోని పాఠశాలలకు ఇస్తున్నట్టుగా స్పెషల్ క్యాజుయల్ లెవుపు సౌకర్యాలను అన్ని ఎయిడెడ్ స్కూల్సుకూడ ఇవ్వవలసినదిగా వివిధ యాజమాన్యాల వారిని, ప్రధానోపాధ్యాయులను అభ్యర్థించారు,

తెలుగుగ్రేడు 11 విశారద తెలుగు పండితులను ఉద్యోగాలనుంచి తొలగించకుండా వారికి కనీస అర్హతలు సంపాదించడానికి కనీసం అయిదు సంవత్సరాల కాలపరిమితిని ఇవ్వవలసినదిగా ప్రభుత్వం వారిని కోరారు.

మిద్నాపూర్ ఉప ఎన్నికలో అసెంబ్లీ ఎన్నికైన మాజీ మంత్రి శ్రీ విశ్వనాథ్ ముఖర్జీని పశ్చిమ బెంగాల్ యునైటెడ్ ఫ్రంట్ అభినందించినట్టు కలకత్తా వార్త.

హుజూరునగరు సమితిలో ఆరు రోడ్లకు మరమ్మతులు

—స్థాయీ సంఘాలచే నిధుల మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరునగరు, ఫిబ్రవరి 24 — నల్లగొండ జిల్లా హుజూరునగరు పంచాయతి సమితి 1 5,6,7 స్థాయీ సంఘాల సమావేశాలు మొన్న జరిగాయి.

సమితి ప్రాంతంలో గోట్టపు తెగుళ్ళ నివారణకై వ్యవసాయ విస్తరణాధికారి గైకొనవలసిన చర్యలను వివరించారు.

రైతులకు సకాలంలో ఉపయోగ పడే నిమిత్తం స్పేయర్ల పరికరాల కొనుగోలు నిమిత్తం, బచ్చి ఎరువుల విత్తనాల కొనుగోలుకు డబ్బును మంజూరు చేశారు.

హుజూరునగరు నుంచి గోవిందాపురానికి, బూర్గుల తండ నుంచి సోవవృక్షేత్రానికి, మేనగాల నుంచి పోకానిగూడెం వరకు బూచగర్ల నుంచి వేణుగోపాలపురానికి, కొక్కరేనినుంచి వెలదండకు రోడ్ల మరమ్మతులకై నిధులను మంజూరుచేశారు.

పాలకేడు, తొనుగోడు, సోమారం, బొప్పులపాలెం, తాడువాయి, అకుపాముల, ప్రెచికలదిన గ్రామ పంచాయతీ బడ్జెట్టును వీరు ఆమోదించారు.

సమితి ప్రెసిడెంటు శ్రీ రావకొండ విశ్వనాథం స్థాయీ సంఘాల సమావేశాలకు అధ్యక్షత వహించారు.

బి డి. ఓ. శ్రీ హీరారాం సమితి అభివృద్ధిని సమీక్షించారు.

మంచినీటి పథకం

హుజూరునగరు, ఫిబ్రవరి 24 — పట్టణ మంచినీటి పథకానికి లోగడ తెలంగాణా ప్రాంతీయ నిధుల నుంచి ఆరు లక్షల రూపాయలను మంజూరు చేశారు. వర్తమాన సంవత్సరంలో తెలంగాణా వలువ ఎట్టణాలలో మంజూరు అయిన మంచినీటి పథకాలను అమలు ఎరచుటకై ప్రభుత్వం నిర్ణయం తీసుకొని అదేశాలను ఇచ్చినది

ఈ ఏడే పథకాలను చేపట్టడానికి వార్షిక నిధుల కేటాయింపులు జరిగాయని కొద్ది రోజులలోనే ఎనిని ప్రారంభించగలరని తమ వద్దకు వెళ్ళిన ఎట్టణ ప్రముఖులు సర్వశ్రీ కె పి. రెడ్డి, కామిరెడి నరసయ్య వంకాయల వీరయ్య, పొతుగంటి రామయ్యకు రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ అక్కిరాజు వాసుదేవరావు తెలిపారు.

తాండూరు బాధిత ప్రాంతాలకు శిస్తు రెమిషన్

రెవిన్యూ మంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 24— జనసంఘం తరఫున శ్రీ నారాయణ, శ్రీ కె. కృష్ణమోహనరావు నాయకత్వం వహించిన ఒక రాయబారం నేడు రెవిన్యూమంత్రి శ్రీ తిమ్మారెడ్డిని కలుసుకొని తుపాను బాధిత ప్రాంతాలన్నిటికీ శిస్తు రెమిషన్ ఇవ్వాలని కోరారు. ఈ సమస్యను గూర్చి తెలుసుకోవడానికి ఒక ఉన్నతాధికార సంఘం ఏర్పాటించాలని సూచించారు.

గిరిజన ప్రాంతాలలో పెక్కు రోడ్ల నిర్మాణం

ఉపముఖ్యమంత్రి అభిభాషణ

పాములేరుకొండ నదిమీద వంతెనకు శ్రీ నరసింగరావుచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రాజమండ్రి, ఫిబ్రవరి 24—

ఇక్కడకు 55 మైళ్ళ దూరాన వున్న మారేడుమిల్లి - చింతూరు రోడ్డులో పాములేరుకొండ నదిమీద నాలుగు లక్షల 25 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన వంతెనకు మొన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ప్రారంభోత్సవం చేస్తూ, గిరిజన ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం చాల ముఖ్యమని, అందుకోసం 740 లక్షల రూపాయలను ప్రభుత్వం కేటాయించినదని, అందులో ఈ ఏడు రెండు కోట్ల రూపాయలను వెచ్చిస్తుందని అభిభాషించారు.

గిరిజనులు హింసాపూరితమైన చర్యలను ప్రోత్సహించేవారి మాట వినక, శాంతియుత సహజీవనానికి అలవాటుపడవలెనని, గిరిజన ప్రాంతాలలో ఏది సంవత్సరాలుగా స్థిర నివాస మేర్పరచుకున్న వ్యవసాయదారులు కుటుంబాలకుపుట్టడానికి ఏడెకరాల చొప్పున గిరిజనులకు కూడా వ్యవసాయానికి కావలసిన భూములు, పెట్టుబడులు, విత్తనాలు, ఎరువులు అన్నీ సరఫరా చేయడానికి ప్రభుత్వం నిర్ణయించినదని ఉప ముఖ్యమంత్రి శ్రీ నరసింగరావు చెప్పారు.

సభకు అధ్యక్షత మహస్తూ తూర్పు గోదావరి జిల్లాకలెక్టరు శ్రీ ఎస్, మాలకొండయ్య మారేడుమిల్లి సమితిలోని మురా గ్రామాలలోని గిరిజనులకు ప్రభుత్వం చేయనున్న సౌకర్యాలను వివరించారు.

ఆంధ్రప్రదేశ్ రోడ్సు, బిల్డింగ్సు చీఫ్ ఇంజనీరు శ్రీ ఎ. ఆర్. సత్యనారాయణరావు ఈ సందర్భంగా పాములేరు వంతెనమీద ఒక "బ్రోచెర్"ను ఆవిష్కరిస్తూ, ఖర్చుకు ఈ వంతెన నాలుగు లక్షల 25 వేల రూపాయలు అయినా, రహదార్లలో దాని ప్రాముఖ్యత చాల వున్నదని, శిఖరపై 44 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న వంతెన 1971 ఏప్రిల్ నాటికి పూర్తి అయ్యేసరికి 31 మైళ్ళ మారేడుమిల్లి-చింతూరు రోడ్డును డబ్బు లేకపోతే కేంద్రం నుంచి పుచ్చుకొనైనా సరే పూర్తి చేస్తామని,అప్పుడు రాజమండ్రి-భద్రాచలం, రాజమండ్రి- హైదరాబాద్, రాజమండ్రి- నాగపూర్‌కు చక్కని రహదారి సౌకర్యాలు ఏర్పడడమేకాక ప్రమాణంలో 60 మైళ్ళు, రెండు గంటలు కలిసిరాగలవని విపులీకరించారు.

మారేడుమిల్లి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ మెర్ల సత్యసిరెడ్డి తొలుత స్వాగతం పలికి, సమితి అవసరాలను ఉపముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.

శాసనసభ్యులు శ్రీ బోడే మల్లికార్జున గిరిజనులు, పెద్దిడి ప్రాంతాల ప్రజలు సమైక్యతా భావంతో వుండవలెనని కోరారు.

తూర్పు గోదావరి జిల్లా హరిజన, గిరిజన వెనుకబడిన తరగతుల కాంగ్రెసు తరఫున శ్రీ కొమ్మన వీరభద్రుడు పాల్గొన్నారు. కూలుపు వేలం వేయడం వల్ల ధనవంతులకే వినా

క్రీడాభిరామం

జోహన్స్‌బర్గ్ టెస్ట్‌లో దక్షిణాఫ్రికా పైచేయి

రెండవ ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా జట్టులో 88 పరుగులకే అయిదు వికెట్లు పతనం

జోహన్స్‌బర్గ్, ఫిబ్రవరి 24— మూడవ టెస్ట్ మ్యాచిలో దక్షిణాఫ్రికా జట్టుపై విజయం సాధించడానికి 485 పరుగులు చేయవలసి వున్న ఆస్ట్రేలియా జట్టు నాలుగవ రోజు ఆట ఆఖరుకి 88 పరుగులకే అయిదు వికెట్లు పోగొట్టుకొని దైన్యస్థితిలో వుంది.

అంతకుముందు దక్షిణాఫ్రికా జట్టు తమ రెండవ ఇన్నింగ్స్‌లో 408 పరుగులు చేసి అంతా అవుటయారు.

దక్షిణాఫ్రికా జట్టు ఇంత పెద్ద స్కోరు చేయడానికి వైస్ కెప్టెన్ బార్లో 110 పరుగులు చేయడం ఒక కారణం మూడవ వికెట్టుకు ఈయన,గ్రాహం పొలాక్ కలసి 193 పరుగులు చేశారు.

గ్రాహంపొలాక్ (87) లీఇర్విన్ (73) ఈ మ్యాచిలో వరుసగా రెండు ఇన్నింగ్స్‌లోను అర్ధ సెంచరీలు చేశారు.

పొలాక్ చేసిన 87 పరుగులలోను ఒక సిక్స్, 13 బౌండరీలు వున్నాయి.

స్కోరు వివరాలు. దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్ 279, రెండవ ఇన్నింగ్స్ 408. ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ 202, రెండవ ఇన్నింగ్స్ అయిదు వికెట్ల నష్టానికి 88.

సిలోన్ జట్టుపై ఎమ్. సి. సి. విజయం

కొలంబో, ఫిబ్రవరి 24— సిలోన్‌లో జరిగిన అనధికార క్రికెట్ టెస్టులో ఎం.సి.సి. జట్టు సిలోన్ జట్టుపై 173 పరుగుల తేడాతో విజయం సాధించింది.

స్కోరు వివరాలు: ఎం.సి.సి. 132, ఏడు వికెట్లకు 302 డిక్లేర్. సిలోన్ జట్టు: 134, 127.

ఏలూరులో కోళ్ళ పెంపక కేంద్రానికి ప్రారంభోత్సవం

ఏలూరు, ఫిబ్రవరి 24—శ్రీ కలిగొట్ల సుందరశాస్త్రి ఆధునిక పద్ధతులతో ఇక్కడ ఏర్పరచిన కోళ్ళ పెంపకం కేంద్రానికి మన్నా జిల్లా పశుసంవర్ధ్యశాఖాధికారి డాక్టర్ టి. ఎస్. వెంకట్రాజు ప్రారంభోత్సవంచేశారు. బ్యాంకి ఏజెంటు శ్రీ బి ఎ. కుమారు, కోళ్ళు, గ్రుడ్ల విక్రయ, విస్తరణాధికారి డాక్టర్ టి. రామారావు, పశువైద్యులు శ్రీ బి. హయగ్రీవరావు శ్రీ బి. నారాయణరావు, శ్రీ ఎం. వి. సుబ్బారావు, శ్రీ వి. వి. సత్యనారాయణ మాట్లాడారు.

జపానుకు మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌కు యావజ్జీవ శిక్ష

విజయవాడ, ఫిబ్రవరి 24— మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సంపర తాతాబ్బాయి గత సంవత్సరం సెప్టెంబర్ 14న శ్రీ మావవరపు సరస్వతీరావును హత్య దురభిమానంతో హత్య చేశాడనే నేరారోపణపై కృష్ణాజిల్లా సెషన్స్ జడ్జి శ్రీ సి. ఎస్. అనంత్ ఆయనకు యావజ్జీవ కారాగారవాస శిక్ష విధించారు.

విజయవాడ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ పి. వి. నరసింహమూర్తి, పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. సత్యనారాయణ సహాయంతో కేసు దర్యాప్తు చేశారు.

మంగళగిరికి మంచినీటి పథకం

సత్వరమే అమలుకై జనసంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, ఫిబ్రవరి 24— మొన్న గుంటూరు జిల్లా మంగళగిరి మండల భారతీయ జనసంఘ్ సర్వసభ్య సమావేశం ఆంధ్రప్రదేశ్ జనసంఘ్ సహాయ కార్యదర్శి శ్రీ టి.రామాచార్యులు అధ్యక్షతన జరిగింది.

మంగళగిరి మంచినీటి పథకం అమలులో జరుగుతున్న జాప్యాన్ని నిరోధించి సత్వరమే అమలుచేయవలెనని, పథకం లోపభూయిష్టమైనందున గుంటూరు ఛానల్ నుంచి వేరే పథకాన్ని నిర్మించవలెనని వీరు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

నూలు, రంగులు, రసాయనాలను సక్రమమైన ధరలకు సరఫరాచేసి చేనేతపరిశ్రమలో ఏర్పడిన మాంద్యాన్ని తొలగించవలసిందిగా వారు కోరారు.

మండల జనసంఘ్ కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారావు వందన సమర్పణం చేశారు.

మా మోటార్ సైకిల్ స్కీము

మొదటి డ్రా ది 26-2-70 ఉ॥ 9-30 గం॥కు

శ్రీ జి. యస్ రాజు,

(మానేజింగ్ డైరెక్టర్ ఆఫ్ సిటీస్, టౌన్ కాంగ్రెస్ (ప్రెసిడెంట్) వారి సమక్షమున

శ్రీ డా॥ గద్దే పూర్ణచంద్రరావు ఎం.బి.బి.ఎస్.

(వైస్‌మేన్ విజయవాడ మున్సిపల్) వారిచే

మా ఆవరణలో "డ్రా" తీయబడునని తెలియపర్చుటకు సంతోషిస్తున్నాము.

శ్రీ జయశ్రీ ఎంటర్‌ప్రైజెస్,

గాంధీనగరము – విజయవాడ-3. Phone : 6646

NAVIN



ఎక్సైడ్ నాణ్యత సాటిలేనిది

మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్, కేరళకు మెయిన్ ఏజెంటు

ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లి.,

మద్రాసు - కోయంబత్తూరు - బెంగుళూరు - సికింద్రాబాద్ - ఎర్నాకులం.

EJAC-I (GEC-M) TEL

Printed and Published by K L N Prasad at Andhra Printers Ltd Vijayawada-2, Editor Narla Venkateswara Rao

హిందీయేతర ప్రజలకు నెహ్రూ హామీలు

అమలు చేయవలెనని శ్రీ కామరాజ్ అభిభాషణ

మద్రాసు, ఫిబ్రవరి 24— స్వర్గీయ నెహ్రూ హిందీ భాష మాట్లాడని ప్రజలకు ఇచ్చిన హామీలను తూ. చ. తప్పకుండా అమలు పరచడానికి కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని సవరించాలని శ్రీ కామరాజ్ కోరారు.

కొద్ది సంవత్సరాల క్రితం, భాషా బిల్లుకు అనుబంధించబడిన తీర్మానం పార్లమెంటుచే ఆమోదించబడిందని, ఈ తీర్మానం హిందీ భాష మాట్లాడని ప్రజలపై తీవ్రమైన బరువును వుంచిందని. ఈ అసమానాన్ని తుడిచి పెట్టించాలని ఆయన అన్నారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడైన శ్రీ కామరాజ్ జాతీయ విద్యాసంస్థల తమిళ అభివృద్ధి మండలికి చెందిన మద్రాస్ జిల్లా కన్వెన్షన్‌లో మొన్న మాట్లాడుతూ, స్వర్గీయ నెహ్రూ వాగ్దానాలను అమలుపరచడానికి రాజ్యాంగ సవరణను ప్రతిపాదించే తీర్మానాన్ని డి. ఎం. కె. తీసుకువచ్చినట్లయితే, ఉత్తరభారతంలోని ప్రతిపక్ష కాంగ్రెస్ వాదులు బలపరుస్తారా, లేదా, అని తనను డి ఎం కె. వారు అడగడం హాస్యాస్పదమని శ్రీ కామరాజ్ అన్నారు.

ఇటువంటి తీర్మానాన్ని డి. ఎం. కె. పార్లమెంటులో తీసుకువస్తే, వారి కొత్త మిత్రులూ శ్రీమతి గాంధీ దానిని సపోర్టు చేస్తుందా అని ఆయన ప్రశ్నించారు

ఈ సమస్యపై తన సహచరులు తనను సపోర్టు చేసినా చేయకపోయినా, ఏ ఇతర పార్టీ సపోర్టు చేసినా చేయకపోయినా, తానీ విషయంపై గట్టిగా నిలబడి తాదోపేదో తేల్చుకొనడానికి సిద్ధంగా వున్నానని శ్రీ కామరాజ్ నొక్కి వక్కాణించారు.

ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ. నాల్గవ పంచవర్ష ప్రణాళిక అమలుచేయడంలో ఏ మాత్రం ఆలస్యంజరిగినా దేశానికి ప్రమాదకర ఫలితాలు సంభవిస్తాయని హెచ్చరించారు. అనుకున్న ప్రకారం నాల్గవ ప్రణాళికను అమలుపరచి వున్నట్లయితే. దేశం నేడు బవ పంచవర్ష ప్రణాళిక అమలుచేయడానికి సిద్ధంగా వుండివుండేది.

జరిగిన ఈ ఆలస్యం దేశక్షీణతకి బాధలకి కారణభూతమైందని ఆయన విమర్శించారు.

గతంలో దేశం అనుభవించిన ఎన్నో బాధలకు బాధ్యత ఏ వ్యక్తిపైనను తాను వేయడంలేదని, దేశాన్ని ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు ఎరిష్కారమార్గాలను వెదకడమే నేటి కర్తవ్యమని ఆయన చెప్పారు.

లాభదాయకం కాని రైలు మార్గాలు

ప్రయివేటు రంగానికి అప్పగింతకు ప్రభుత్వం నిరాకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24— లాభదాయకం కాని రైలు మార్గాల నిర్వహణను ప్రయివేటు రంగానికి ఇవ్వాలన్న కోర్కెను నిన్న రాజ్యసభలో ప్రభుత్వం త్రోసిపుచ్చింది.

అలాంటి ప్రతిపాదన ప్రభుత్వంవద్దలేదని రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. ఎల్. చతుర్వేది శ్రీ ఎమ్. కె. మెహతా ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

లాభదాయకంకాని రైలు మార్గాలను మూసివేయాలని ప్రభుత్వం ఆలోచించడం లేదని మంత్రి సభవారికి హామీ నిచ్చారు.

పరిపాలనా సంస్కరణల సంఘంవారు రైల్వేలపై పంపిన నివేదిక ప్రభుత్వానికి ఇటీవలనే చేరిందని, దాన్ని పరిశీలిస్తున్నామని మంత్రి తెలియజేశారు.

"గాలిబ్ గొప్ప భారతీయ కవి"

ప్రధాని శ్రీమతి గాంధి ప్రశంస

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 24—గాలిబ్ ప్రముఖ ఉరుదూకవే గాక. గొప్ప భారతీయ కవి కూడానని ప్రధాని శ్రీమతి గాంధీ మొన్న ఇక్కడ గాలిబ్ పేరుతో ఏర్పాటు చేసిన అధ్యయన కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

మానవతావాదమే ఆయన పతమని, ఆయన ఆలోచనలు. అభిరుచులు మూడ విశ్వాసాలకు అతీతంగా వున్నాయని ఆమె చెప్పారు.

6 లక్షల విలువ గల దొంగ వస్తువుల పట్టివేత

బొంబాయి అవినీతి నిరోధక శాఖాధికారుల చర్య

బొంబాయి, ఫిబ్రవరి 23 4 లక్షల 6 వేల రూపాయల విలువగల నైలాన్ నూలు తదితర వస్తువులను అవినీతి నిరోధక శాఖ అధికారులు దాంద్రా-జుహు సముద్ర తీరం వద్ద మొన్న ఉదయం పట్టుకొన్నారు

అధికారులను చూచిన ఈ ముఠా దూరంగా పారిపోయి చీకటిలో అదృశ్యమయ్యారు.



విజయవాడలో "గాంధి దర్శన్" రైలును చూడవచ్చిన ప్రజాసందోహం

శ్రీ మూర్తిరాజు అధ్యక్షతన ఒక విశ్వవిద్యాలయం

స్థాపనకై నారాయణపురంలో జరిగిన ఆయన జన్మదిన అభినందన సభలో సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నిడదవోలు, ఫిబ్రవరి 24 — శ్రీ మూర్తిరాజు స్వయంగా ఒక విశ్వవిద్యాలయాన్ని స్థాపించవలెనని నిన్న నారాయణపురంలో జరిగిన శ్రీ మూర్తిరాజు జన్మదినోత్సవ అభినందన సభలో మంత్రి శ్రీ తోట రామస్వామి సూచించారు.

గాంధీ శత జయంతి ఉత్సవాలు, కస్తూర్బా వర్ధంతి శ్రీ చింతలపాటి పరప్రసాద మూర్తిరాజు అర్ధశతాబ్ది పూర్తి ఉత్సవం, మహాత్మా గాంధి జూనియర్ కళాశాల ఆవరణలో నిన్న అత్యంత వైభవంగా జరిగాయి.

తాడేపల్లి గూడెముకు సమీపంగా వున్న నారాయణపురంవద్ద జరిగిన ఉత్సవాలకి జిల్లాలోని అన్ని మూలలనుంచి వేలాది ప్రజలు, దాపిరాజు ధర్మసంస్థకు చెందిన 61 విద్యా సంస్థలలోని రెండువేల మంది బాలబాలికలు హాజరయ్యారు.

ఆంధ్ర సర్వోదయ మండలి ప్రెసిడెంట్ శ్రీ ప్రభాకర్‌జీ ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు, శ్రీ రుద్రరాజు రామలింగరాజు గాంధీ దర్శన్ ప్రదర్శనకి ప్రారంభోత్సవం చేశారు. గాంధీజీ, కస్తూరిబాల నిలువెత్తు చిత్రపటాలను వుంచిన గాంధీ కుటీరానికి శ్రీ ప్రభాకర్‌జీ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ మూర్తిరాజు నడుపుతున్న 61 విద్యా సంస్థలకి చెందిన 2 వేలమంది విద్యార్థినీ విద్యార్థులు డ్రిల్లు చేశారు. విద్యార్థుల నుంచి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య వందనం స్వీకరించారు. జాతీయ పతాకాన్ని జిల్లా విద్యా శాఖాధికారి ఎగురవేశారు. అనంతరం శ్రీ వావిలాల "విద్యాజ్యోతి" అనే విద్యార్థి మాసపత్రికను ఆవిష్కరించారు,

శ్రీ వావిలాల ఉపన్యాసం

శ్రీ మూర్తిరాజు సతీమణి శ్రీమతి సత్యవతి సహాయ సహకారాలు లేకపోయినట్లయితే, శ్రీ రాజు యింతటి మహత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహించడం కష్టసాధ్యమని. శ్రీ మూర్తిరాజు ఆయన భార్య ప్రజా సేవకి చెందిన కార్యక్రమాలను చేపట్టడంలో చాలా దిట్టలని. శ్రీవావిలాల ప్రసంగించారు,

పంచాయతిరాజ్ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి మాట్లాడుతూ, విద్యాసంస్థలను శ్రీ రాజు నడుపుతున్న తీరుకు తాను ముగ్ధుడనయ్యానన్నారు.

దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ రామలింగరాజు మాట్లాడుతూ, శ్రీ మూర్తిరాజు "కారణజన్ముడని. ఆయన మహాత్మా గాంధీజీ వలన ప్రేరేపింపబడిన వాడని అన్నారు.

శ్రీ యుతులు సాధు సుబ్రమణ్యం, పి. శేషావతారం, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెంకట్రామరాజు, శ్రీమతి లక్ష్మీ దాయమ్మ సభకో ఉపన్యసించారు.

శ్రీ మూర్తిరాజును, ఆయన భార్యను నూట్ఖద్దరు వస్త్రాలతో బహూకరించారు.

ముగ్గురు గాంధీలు

శ్రీ ప్రభాకర్‌జీ తన అధ్యక్షోపన్యాసంలో. ప్రభుత్వ గాంధి, పార్టీ గాంధి. ప్రజా గాంధి అనే మూడురకాల గాంధీలు నేడు దేశంలో వున్నారని అన్నారు, ఉత్సవాల సందర్భంలో కొన్ని పుస్తకాలు ప్రచురించి, రైల్వేస్టేషన్‌లో కొన్ని గాంధీ బొమ్మలు తగిలింపజేస్తే, గవర్నమెంట్ గాంధీ చేయవలసిన పని పూర్తిఅవుతుంది అని ఆయన అన్నారు.

"ఎన్నికలు తదితర సమయాలలో నినాదాలయిస్తే పార్టీ గాంధి సంతృప్తి చెందవచ్చు. ఈ ఇద్దరు గాంధీలు పని అయిపోగానే మరణిస్తారు. కాని ప్రజలగాంధి తరతరాలవరకు జీవిస్తారు.

ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ దృష్టిలో గాంధి శతజయంతి ఉత్సవాలు ఫిబ్రవరి 22వ తేదీతో పరిసమాప్తంకావచ్చు. కాని వాస్తవమైన గాంధి శతజయంతి ఉత్సవాలు నేటి నుంచే ప్రారంభమయ్యాయి" అని శ్రీప్రభాకర్‌జీ ప్రసంగాన్ని ముగించారు.

శ్రీ మూర్తిరాజు మాట్లాడుతూ,నేటి విద్యార్థులను జాతీయ వీరులుగా మలచడానికి,వారు పవిత్ర జీవితాలను లడపడానికి తాను ఈ 61 సంస్థలను నడుపుతున్నానని చెప్పారు.

సభ నంతరం సాంస్కృతికప్రదర్శనలు ప్రదర్శించారు. జిల్లా అన్ని వైపుల నుంచి వచ్చిన వారికి భోజన సదుపాయం చేశారు.

"రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో మెజారిటీ వుంది"

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శ్యామ్ చరణ్ శుక్లా వివరణ

భోపాల్, ఫిబ్రవరి 24 — కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టి విశ్వాసం పొందవలసిందని ప్రత్యర్థి నాయకుడు శ్రీ జి. గోవింద నారాయణ్‌సింగ్ మొన్న ఢిల్లీలో చేసిన ప్రకటన విషయం తాను పట్టించుకోవలసిన అవసరం లేదని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీశ్యామ్ చరణ్ శుక్లా నిన్న ఇక్కడ అన్నారు.

పార్టీలో తన మెజారిటీపట్ల తనకు విశ్వాసం వుందని, తమ బలంపట్ల విశ్వాసం లేనివారే విశ్వాసం పొందాలని కూడా ఆయన విలేకరులకు చెప్పారు.

రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం మార్పుకు శ్రీ సింగ్ చేస్తున్న ప్రయత్నం గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పడానికి నిరాకరించారు. శ్రీ సింగ్ స్వయంగా తనతో చెప్పనిదే ఆ విషయం గురించి ఏ విధమైన వ్యాఖ్య చెయ్యనని శ్రీ శుక్లా అన్నారు.

శ్రీ సింగ్ ఎప్పుడు కలుసుకుంటారని అనుకుంటున్నారని అడిగిన ప్రశ్నకు దానిని గురించి తనకు తెలియదని శ్రీ శుక్లా చెప్పారు.

మధ్యప్రదేశ్ మంత్రి వర్గం పునర్నిర్మాణం

అసెంబ్లీ బడ్జెట్టు సమావేశం తర్వాత జరగగలదని ముఖ్యమంత్రి వెల్లడి

భోపాల్, ఫిబ్రవరి 24— మధ్యప్రదేశ్ బడ్జెట్ సమావేశం ముగిసేవరకు మంత్రి వర్గం పునర్నిర్మాణం జరగబోదని ముఖ్యమంత్రి శ్రీ శ్యామ్‌చరణ్ శుక్లా చెప్పారు.

న్యూఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితోను, అధికార కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్ రామ్, మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా తిరుగుబాటు వర్గం నాయకుడు శ్రీ గోవింద నారాయణ్‌సింగ్‌లతో చర్చలు జరిపి తిరిగి వచ్చిన తర్వాత శ్రీ శుక్లా పత్రికలవారితో మాట్లాడుతూ, బడ్జెట్ సమావేశంలో తన మంత్రివర్గానికి ఎట్టి ముప్పు లేదని అన్నారు.

అసెంబ్లీ బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి 26వ తేదీన ప్రారంభం కాగలదని అనుకుంటున్నారు.

తాను మంత్రివర్గాన్ని పునర్నిర్మించినప్పుడు మంత్రులను తీసుకొనే హక్కు తనదేనని ఆయన స్పష్టంచేశారు.

బొంబాయి, ఫిబ్రవరి 24— మైసూరు – మహారాష్ట్ర సరిహద్దు వివాదాన్ని సత్వరం పరిష్కరించాలని కోరుతూ శివసేన అధ్వర్యాన వచ్చే సోమవారంనాడు బొంబాయి బంద్ జరుగుతుంది,

కేంద్రంలో ఫెడరల్ వ్యవస్థ ఏర్పాటు

తమిళనాడు ముఖ్యమంత్రి వివరణ

మద్రాసు. ఫిబ్రవరి 24— ఇతోధిక అధికారాలు కావాలన్న రాష్ట్రాల అభ్యర్థనకు సమాధానంగా, కేంద్రంలో రాష్ట్రాలకు సమాఖ్య ఏర్పాటు చేయాలన్నది తమ పార్టీ ప్రాతినిధ్యం ఇస్తూ తమ పార్టీ నూతన దృక్పథమని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నిన్న ఇక్కడ వివరించారు.

తిరుచినాపల్లిలో డి. యం. కె. సభకు హాజరైన తరువాత శ్రీ కరుణానిధి నేటిఉదయం ఇక్కడకు వచ్చారు.

పార్టీ నూతన దృక్పథాన్ని ఎలా రూపొందించారో తరువాత చర్చించగలమని వివరించారు.

ప్రతి రాష్ట్రానికి స్వయం నిర్ణయాధికారాలను ఇస్తూ కేంద్రంలో ఫెడరల్ వ్యవస్థను ఏర్పాటు చేయడమన్నది తమ దృక్పథమని వివరించారు.

డి. యం. కె., పంజాబ్‌లో అకాలీదళ్ వంటి కాంగ్రెసేతర ప్రభుత్వాలవలె ఇతోధిక అధికారాలు కావాలని చాటుగా పెక్కు కాంగ్రెసు ప్రభుత్వాలు కోరుతున్నాయని తమిళనాడు ముఖ్యమంత్రి చెప్పారు.

"వాణిజ్య ప్రగతికి వ్యాపార ప్రకటనలు దోహదకరం"

తమిళనాడు గవర్నర్ అభిభాషణ

మద్రాసు. ఫిబ్రవరి 24— తమిళనాడు గవర్నర్ సర్దార్ ఉజ్జల్‌సింగ్ మాట్లాడుతూ, కేలెండర్లు, పోస్టర్లు మొదలయిన ఎడ్వర్‌టైజ్‌మెంట్ విషయాల్లో జపాన్ సాధించిన ప్రగతినిచూచి అభివృద్ధిపొందుతున్న దేశాలు నేర్చుకోవలసింది చాలావుందని అన్నారు.

జపాన్ రాయబార కార్యాలయము, మద్రాసు ముద్రాపకుల సంఘము సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఒక ప్రదర్శనను ప్రారంభోత్సవంచేస్తూ వ్యాపార ప్రకటనలు వర్తక వాణిజ్యాలకు ఎంతో సహాయకారిగా వుండాలని చెప్పారు.

ముద్రణా యంత్రాలు, న్యూస్‌ప్రింట్, దిగుమతి చేసుకోవడానికి దేశం ప్రతి సంవత్సరం మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నదని, ఇకనుంచి స్వయం సమృద్ధిని సాధించడానికి ప్రయత్నించాలని ఆయన సూచించారు.

జపాన్ కాన్సుల్ జనరల్ శ్రీ మినాబో సుచియా మాట్లాడుతూ, ఇటువంటి ప్రదర్శనలు ఉభయ దేశాలమధ్య సదవగాహనకు దోహదం చేస్తాయని అన్నారు.

కేరళ ప్రభుత్వంపై శ్రీ గోపాలన్ విశిత విమర్శ

బెంగుళూరు, ఫిబ్రవరి 24—కేరళ ప్రభుత్వానికి ఇక అధికారంలో వుండే హక్కు లేదని. కాబట్టి అది రాజీనామా చేయాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నిన్న అన్నారు.

కేరళలోను, పశ్చిమ బెంగాల్‌లోను కాంగ్రెసు వ్యతిరేకంగా ప్రచండులు ఏర్పడినాయని. ఎన్నికలలో తీవ్రంగా ప్రతిఘటించిన కాంగ్రెసును కేరళ మంత్రివర్గంలో చేర్చుకొనడం జరిగిందని. అలాంటప్పుడు అధికారంలో వుండడానికి మినిస్టింగ్ ప్రభుత్వానికి నైతిక హక్కు ఎక్కడిదని శ్రీ గోపాలన్ ప్రశ్నించారు.

మూడు నెలల కేరళ ప్రభుత్వం హయాంలో కొందరు శ్రీలను సెంట్రల్ రిజర్వు పోలీసులు మానభంగంచేశారని ఆయన ఆరోపించారు.

ఒక కమ్యూనిస్టు ప్రభుత్వానికి సిండికేట్, జనసంఘం. స్వతంత్రపార్టీల మద్దతు లభించినప్పుడు అది ఎలాంటి ప్రభుత్వమైనా పుట్టుకొచ్చిందని ఆయన ప్రశ్నించారు.

"ప్రజాస్వామ్య శక్తులు ఏ కాంగ్రెసుతోను పొత్తు పెట్టుకోరాదు"

శ్రీ ఎ. కె. గోపాలన్ సూచన

బెంగుళూరు, ఫిబ్రవరి 24— ప్రజాస్వామ్య శక్తులు కాంగ్రెసులోని ఏవర్గంతోను పొత్తు పెట్టుకొనరాదని, వారి ప్రజాస్వామ్యతిరేక విధానాలను ఎదుర్కొనే నిమిత్తం ప్రజలను సమీకరించాలని మార్క్సిస్టుపార్టి నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్ సూచించారు.

కాంగ్రెస్‌లోని ఉభయ వర్గాల మధ్య తన కెట్టి భేదం కనిపించడంలేదని ఆయనఇక్కడ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ చెప్పారు.

రెండు కాంగ్రెసులలోను గుత్తాధిపతులు, పెట్టుబడిదారులు అభివృద్ధి విరోధులు వున్నారని, రెండు పార్టీలవాటు ప్రజలలో గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన చెప్పారు.

కాశ్మీర్ ప్రజలు నిర్ణయించడానికి కాశ్మీరీల సమావేశం

శ్రీ షేక్ అబ్దుల్లా సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24— పాకిస్థాన్ ఆధీనంలోని అజాద్‌కాశ్మీర్‌లో జీవిస్తున్న 123 మంది కాశ్మీరీలను జమ్మూ–కాశ్మీర్ పీపుల్స్ కన్వెన్షన్‌కి చెందిన ద్వితీయ త్రైమాసిక సమావేశంలో పాల్గొనడానికి అనుమతించవలసినదిగా శ్రీషేక్ అబ్దుల్లా భారత, పాకిస్థాన్ ప్రభుత్వాలను కోరారు. ఈ సమావేశం వచ్చే మే నెల చివరి వారంలో జరుగుతుందని అనుకుంటున్నారు.

ప్రధాని శ్రీమతి గాంధికి పాకిస్థాన్ ప్రెసిడెంట్ శ్రీ యాహ్యాఖాన్‌కి శ్రీ అబ్దుల్లా ఉత్తరాలు వ్రాసి. వానిలో సమావేశానికి ఆహ్వానించవలసిన వారిపేర్లు అడ్రసులు కూడా తెలియచేశారు.

ఫిబ్రవరి 3 వ తేదీన వ్రాసిన ఈ ఉత్తరాలకి ఇంతవరకు ఏ సమాధానమూ లేదు. ప్రధానితో శ్రీ అబ్దుల్లా మొన్న జరిపిన ఇష్టాగోష్టి సమావేశంలో ఆయన ఈ విషయాన్ని చర్చించినట్లు తెలిసింది.

పాలఘాట్, ఫిబ్రవరి 24— కేరళలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రతిపక్ష కాంగ్రెసు ఆందోళన ప్రారంభించగలదని కేరళ ప్రతిపక్ష కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. శంకరణారాయణన్ మొన్న ఇక్కడ చెప్పారు.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, ఫిబ్రవరి 24—

వెండి 1 కిలోగ్రామ్	475-00
10 గ్రాములు	4-80
కొబ్బరికాయలు [1000]	
విజయవాడలో	640-00
పాలకొల్లులో	620-00
అమలాపురంలో	600-00
ధాన్యం (కొత్తవి)	
అక్కుల్లు 75 కి. గ్రా.	41-00
నెంబర్లు	48-00
బియ్యం	
అక్కుల్లు (కొత్తవి) 100 కి. గ్రా	83-00
నెంబర్లు (పాతవి)	132-00
అపరాలు	
కందులు	95-00
మినుములు	97-00
పెసలు	96-00
శనగలు	117-00
పేరుశనగకాయ	—
పేరుశనగ పప్పు	—
పేరుశనగ నూనె	447-3

మద్రాసు మార్కెట్టు (ఓపెనింగ్)

మద్రాసు. ఫిబ్రవరి 24

పేరుశనగపప్పు	168-00
పేరుశనగ నూనె	443-00
పేరుశనగ పిండి	47-00
ఆముదం నూనె	280-00


తప్పని సరిగ ప్రతిసినిమాకు
వెళతారు మనుష్యులు
జీతంకాస్త సినిమాకైతే
మిగిలిలేదే ముందే
చీరకు మిగిలిలేదే ముందే
చివరకు మిగిలేదే ముందే.
చలం రచించిన శ్రీరమణి చిత్రం
సంబరాల రాంబాబు
భగవతుల విశ్వనాథరెడ్డి నిర్మాత
కె. వి. మోహన్‌రావు
తీయబడు


మధుమధి చెతిలో కనుమూయడమే
మధువిధువూకూ మోక్షమురా!
చిరిలుకట్టే వయసూ-నగలు పెట్టే వయసూ? నామనుమడు
నాకేదో తియ్యటిదే తెచ్చివుంటాడు!
ఆర్.కె. ఎన్.వి.టి. వారి చిత్రం
తల్లా? పెళ్ళామా
వి.బి. రాజేంద్రప్రసాద్-దర్శకత్వం
N.T.రామారావు, జగ్గయ్య, త్రివిక్రమరావు
నేడే చూడండి!


అమెరికాలో ఇష్టానుసారం పెళ్ళి చేసుకుంటారు. విడాకులిచ్చేసుకుంటారు. అది అక్కడి సమాజం. మనమాత్రం అలా ఎందుకు చేయకూడదు. విజయా?
మిత్రా పిక్చర్స్
మళ్ళీ పెళ్ళి
దర్శకత్వం: C.S.రావు B.A.(Litt)
నేడే చూడండి!


ఫిబ్రవరి 27 విడుదల!
దారి తప్పిన మనస్సు
దారి తప్పిన మనిషి
దారి తప్పిన జీవితం!
దారి తప్పిన ప్రేమ
దారి తప్పిన కామం
దారి తప్పిన ధర్మం
దారి తప్పిన న్యాయం
దారి తప్పిన రాజకీయం
దారి తప్పిన సమాజం
దారి తప్పిన మానవుడు
దారి తప్పిన దేవుడు
దారి తప్పిన ప్రపంచం
దారి తప్పిన ప్రకృతి
దారి తప్పిన ఆకాశం
దారి తప్పిన భూమి
దారి తప్పిన సూర్యుడు
దారి తప్పిన చంద్రుడు
దారి తప్పిన నక్షత్రాలు
దారి తప్పిన గ్రహాలు
దారి తప్పిన కాలం
దారి తప్పిన జీవితం
దారి తప్పిన మరణం
దారి తప్పిన పునర్జన్మ
దారి తప్పిన పాపం
దారి తప్పిన పుణ్యం
దారి తప్పిన నరకం
దారి తప్పిన స్వర్గం
దారి తప్పిన మోక్షం
దారి తప్పిన ఆత్మ
దారి తప్పిన పరమాత్మ
దారి తప్పిన పరబ్రహ్మ
దారి తప్పిన పరంజ్యోతి
దారి తప్పిన పరమపదం
దారి తప్పిన పరమేశ్వరుడు
దారి తప్పిన పరమేశ్వరి
దారి తప్పిన పరమేశ్వరీ పరమేశ్వరులు